మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 2 - నవంబర్ - 2026 : పేజీలు 12

రాప్తాడులో గాయపడిన బాలిక కుటుంబ సభ్యులను పరామర్శ అధికారుల బృందం



బెంగళూరులో మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి నారా లోకేష్



మిగతా 2లో

అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 01 మనంన్యూస్ :

రాప్తాడు జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలలో తీవ్రంగా గాయపడినబాలికముదగ గోపిక తల్లిదండ్రులను బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో పాం ఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా

ఉత్కంఠకు తెర...ప్రశాంతంగా పోలింగ్



హిందూపురంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, వసుంధర దేవి దంపతులు



హిందూపురంలో తన ఓటు హక్కు వినియోగించుకుంటున్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం నవంబర్ 1 మనంబ్యూరో :

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా గతకొన్నిరోజులుగా రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపిన మున్సిపల్ ఎన్నికలు ఆదివారం పోలింగ్ ప్రక్రియతో ముగిసింది. చెదరమదరు సంఘటనలు తప్ప ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. పోలీసు యంత్రాంగం చేపట్టిన ముందస్తు చర్యలు ఫలించడంతో జిల్లా వ్యాప్తంగాపోలింగ్‌సజావుగా సాగింది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకుచేరుకుని తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. జిల్లాలోని అనంతపురం కార్పొరేషన్ తో పాటు తాడిపత్రి,గుంతకల్లు, గుత్తి, రాయదుర్గం,కళ్యాణదుర్గం, ధర్మవరం, పుట్టపర్తి, హిందూపురం, పెనుకొండ, మడకశిర,కదిరి మున్సిపాలిటీల పరిధిలో ఉదయం నుంచి

మిగతా 2లో

- 1 కార్పొరేషన్ తోపాటు 11 మున్సిపాలిటీల్లో ముగిసిన ఎన్నికల ప్రక్రియ
- సమస్యాత్మక కేంద్రాలపై పోలీసుల ప్రత్యేక నిఘా..
- పటిష్ట బందోబస్తు మధ్య ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు

రాప్తాడు దాడి నిందితుడు ఉన్మాది హేమంత్‌పై

పోలీసుల కాల్పులు...



- అనంతపురం జిల్లా ఆత్మకూరు అటవీ ప్రాంతంలో ఘటన
- తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా కాల్పులు జరిపామన్న పోలీసులు
- శనివారం పదో తరగతి విద్యార్థినిపై రంపంతో దాడి చేసిన ఉన్మాది హేమంత్
- అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హేమంత్
- బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థిని



అనంతపురం నవంబర్ 01 మనం బ్యూరో :

అనంతపురం జిల్లా పరిధిలోని రాప్తాడు మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటన రాష్ట్రం లో కలకలం రేపింది. పదవ తరగతి చదువుతున్న అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన గోపికపై నిందితుడు ఉన్మాది హేమంత్ ఎలక్ట్రికల్ రంపంతో జడ్పీ ఉన్నత పాఠశాల లోకి ప్రవేశించి విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయ పరిచిన ఘటన జిల్లాతో పాటు, రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది. ఈ ఘటన అడ్డుకోబోయిన మరో విద్యార్థికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనను

మిగతా 2లో

అంతన్నారు... ఇంతన్నారు...

పోలింగ్ సరళి చూసి ఖంగుతిన్నారూ!



అనంతపురం, నవంబర్ 1 మనంన్యూస్: ఎన్నికల ముందు అంతా చెప్పారు, ఇంతా చెప్పారు.. అనంత నగరంలో ఆర్ఎస్ఎస్ వాదులు డివిజన్ కు 100 మంది చొప్పున 62 డివిజన్లకు 6200 మంది రెగ్గింగ్ చేసుకునేందుకు అనంతలో దిగారని ప్రతిపక్షం వ్యాఖ్యలు చేసింది. అయితే ఆ వ్యాఖ్యలకు పొంతనే లేదన్న విషయం పోలింగ్ శాతం నమోదు అయ్యేంతవరకు కూడా ఎవరికి అర్థం కాలేదు. ఎక్కడికక్కడ గతానికి భిన్నంగా కూటమి శ్రేణులకు ఏమాత్రం తీసిపోనీ విధంగా ప్రతిపక్ష వైసిపి సైతం తమ సత్తా చాటింది. వారు సై అంటే వీరు సై సై అనేలా పలుచోట్ల రక్త గాయాలకు కూడా దిగారు. అయితే ఈ ఇద్దరి రెగ్గింగ్ కు ఎక్కడ ఛాన్స్ లేకుండా పోలీసులు కట్టడి చేసిన తీరు చూస్తే ఔరా అని ఎవరైనా అని తిరాల్సిందే.

పోలీసులపై ఎమ్మెల్యే ఆగ్రహంలో ఆంతర్యం ఏంటి ?

నగరంలోని పలు పోలీస్ స్టేషన్లను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ నేరుగా పరిశీలించారు. అయితే ఈ పరిశీలనలో ఏం జరిగిందో ఏమోగానీ పోలీసులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారని సోషల్ మీడియాలో వైరల్ అయింది.అందువల్లేపోలీసులుపోలింగ్ సరళిని ఎక్కడ రెగ్గింగ్ లేకుండా మరింత కట్టుదిట్టం పటిష్టం చేశారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

మాజీ ఎమ్మెల్యే అనంత ప్రతిభ.... ఎక్కడ తగ్గాలో కాదు ఎక్కడ నెగ్గాలో రాజకీయాల్లో అనంతకు తెలిసినట్టుగా ఎవరికి తెలియదనేది

- పోలీసుల ఫుల్ కంట్రోల్ రిగ్గింగ్‌కు నో ఛాన్స్
- ఫలించిన అనంత పద్మవ్యూహం
- భారీగా తగ్గిన ఓటింగ్ శాతం
- ఓట్లు వేసేందుకు పెద్దగా ఆసక్తి చూపని అనంత ప్రజానీకం
- ఇరు పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్.. రేపే కౌంటింగ్

మిగతా 2లో

గొల్లపల్లి రిజర్వాయర్‌కు పర్యాటక శోభ తీసుకొస్తాం



మిగతా 2లో

- రూ.4.60 కోట్లతో కోన మల్లికార్జున స్వామి ఆలయానికి సీసీ రోడ్డు
- గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద 45 అడుగుల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఏర్పాటు
- కూటమి పాలనలో అభివృద్ధి పనులకు పెద్దపీట
- స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో మంత్రి సవిత

పెనుకొండ నవంబర్ 1 మనం న్యూస్ :

గొల్లపల్లి రిజర్వాయర్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, ఆ ప్రాంతానికి పర్యాటక శోభ తీసుకొస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.పెనుకొండ మండలంలోని గొల్లపల్లి, చంద్రగిరి, దుద్దేబండ, వెంకటగిరిపాళ్యం గ్రామాల్లో మంత్రి సవిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుకొండ జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్య, ఎంపీటీసీ అభ్యర్థి శాంతి రామకృష్ణ, గుట్టూరుఎంపీటీసీఅభ్యర్థి ఆదిశేషును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.కూటమి ప్రభుత్వం

అంతన్నారు.. ఇంతన్నారు... పోలింగ్ సరళి చూసి ఖంగుతిన్నారూ!

పలువురు ప్రముఖుల వాదన. గతంలో 50 డివిజన్లకు 48 డివిజన్లో కైవసం చేసుకున్న సత్తా ఆయనది. టిడిపి కార్యకర్తలు అప్పట్లో ప్రచారానికి వెళ్లాలన్న ఇంటి నుండి కాలు బయట పెట్టేందుకు సాహసించలేదు. అయితే అంతే ప్రతిభను అనంత ప్రస్తుతం కూడా ప్రదర్శించాడని, ఎక్కడ ఏ డివిజన్లో సమస్య వచ్చినా పోలీసుల కంటే ముందుగానే వాలిపోతూ పోలీసులను ఆ ప్రదేశాలకు రప్పించడంలో 100% సక్సెస్ అయ్యాడని చెప్పవచ్చు. నిన్నటి రోజు అనంతపురం నగరపాలక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినప్పటికీ నమోదైన పోలింగ్ శాతం చూసి ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రస్తుతం అయోమయంలో పడినట్లు తెలిసింది. ఓటింగ్ శాతం తగ్గడంతో ఇరు పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. "తక్కువ పోలింగ్ ఎవరికి లాభం? ఎవరికి నష్టం?" అంటూ లెక్కలు వేసుకుంటున్నారు. రేపు జరగనున్న కౌంటింగ్ పైనే అందరి దృష్టి పెట్టినట్లు సమాచారం.

గొల్లపల్లి రిజర్వాయర్‌కు పర్యాటక శోభ తీసుకొస్తాం

అధికారంలోకి వచ్చిన తర్వాత పెనుకొండ నియోజకవర్గంతో పాటు దుద్దేబండ, వెంకటగిరిపాళ్యం పంచాయతీల పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గొల్లపల్లి రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు, త్వరలోనే అక్కడ 45 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు.అలాగే కోన మల్లికార్జున స్వామి దేవాలయానికి రూ.4.60 కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధిలో కియా పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందని, వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని వివరించారు.గత పాలకులు ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో వెనక్కి నెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని మంత్రి సవిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.





రాప్తాడులో గాయపడిన బాలిక కుటుంబ సభ్యులను పరామర్శ అధికారుల బృందం

పరామర్శించారు. ఈ సందర్భంగా బాలిక ఆరోగ్య పరిస్థితిని, అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడి సామ్యూల్, జిల్లా విద్యాశాఖ అధికారి డా. అయ్యుబ్ హుస్సేన్, ఏపీ సి శైలజ పాల్గొన్నారు. బాలిక హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యేవరకు డిపార్ట్మెంట్ వారు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి అక్కడ ఉన్న తల్లిదండ్రులను వైద్యం ఎలా అందుతుంది అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పి.. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.

కన్న బిడ్డల భావించి మెరుగైన వైద్యం: మంత్రి నారా లోకేష్

బెంగళూరు మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాప్తాడు బాలికను మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఇలా గాయపడ్డ పేషెంట్ ను డాక్టర్లు ఎప్పుడు చూడలేదని, ఆమె ప్రాణాలను కాపాడేందుకు తీవ్రంగా శ్రమించారని చెప్పారు. బాలికను తమ సొంత బిడ్డల భావించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరినట్లు పేర్కొన్నారు. బాలికపై రాక్షస దాడికి పాల్పడిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తామన్నారు.

ఉత్కంఠకు తెర.. ప్రశాంతంగా పోలింగ్

పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఆయా ప్రాంతాల్లో ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించగా, ప్రముఖులతోపాటు, ఓటర్లు క్రమశిక్షణతో బారులు తీరి ఓటు వేశారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చిన జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీలు జగదీష్,ఎస్.సతీష్‌కుమార్ సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలిం చారు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సున్నితమైన ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలతో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్, ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రియాక్షన్ బృందాలను మోహరించారు. మొబైల్ బృందాలు నిరంతరం పర్యటిస్తూ పరిస్థితులను పర్యవేక్షించాయి. మరోవైపు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్‌తో పాటు పోలీసు చట్టంలోని 30వ సెక్షన్‌ను కట్టుదిట్టంగా అమలు చేశారు.ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. జిల్లాలో అత్యధికంగా రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో 75. 72% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంపై ఉమ్మడి జిల్లా ఎస్పీ లు సంతృప్తి వ్యక్తం చేస్తూ, పోలీసులకు, ఎన్నికల అధికారులకు సహకరించిన ఓటర్లు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాప్తాడు దాడి నిందితుడు ఉన్మాది హేమంత్‌పై పోలీసుల కాల్పులు..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తీవ్రంగా గాయపడిన విద్యార్థినికి ప్రభుత్వంఅన్ని రకాలుగాఅండగాఉంటుందనిఅమ్మాయికితప్పకుండా న్యాయం జరుగుతుందని అమ్మాయి కుటుంబానికి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనను అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండించారు. నిందితులను బహిరంగంగా ఉరితీయాలని పోలీసులు ఉన్మాదిని ఎన్కౌంటర్ చేయాలని అన్ని వర్గాల ప్రజలతో పాటు విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, అన్ని పార్టీల నాయకులు డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు మంత్రి సత్యకుమార్ ఇతరనాయకులుదగ్గరుండిఅమ్మాయికి ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించేందుకు కృషి చేశారు. మరింత మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించారు అమ్మాయి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలి యజేశాయి. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ జగదీష్ మీడియాతో మాట్లాడుతూ ఉన్మాది హేమంత్ ను అరెస్టు చేసేందుకు 25 పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని,నిందితుడు ఆత్మకూరు అటవీ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించి అతనిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా అతనుతన వద్దఉన్న కత్తితో పోలీసులపై ఎదురుదాడి చేశాడని, ఈ దాడిలో రాప్తాడు సిఐకి గాయాలయ్యాయని, లొంగిపొమ్మని నిందితుడిని హెచ్చరిస్తూ పోలీసులు గాలిలోకి కాల్పులు జరపాలని, నిందితుడు పోలీసులపై ఎదురుదాడి చేయగా ఆత్మ రక్షణ కోసం 6 రౌండ్లు కాల్పులు జరిపారని ఈ కాల్పులలో నిందితుడు తీవ్రంగా గాయపడ్డాడని చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్పీ జగదీష్ తెలిపాడు.

నేడు జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటన..



- కేంద్ర కరువు బృందంలో వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మారేటీమ్ లీడర్‌గా, సభ్యులు నలుగురు, రాష్ట్ర నోడల్ అధికారి వ్యవసాయ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్, జిల్లా పర్యటన.
- జిల్లాలో క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను పరిశీలన చేయనున్న కేంద్ర కరువు బృందం..
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం, నవంబర్ 01 మనం న్యూస్ : సోమవారం నేడు అనంతపురం జిల్లాలో కేంద్ర కరువు బృందం (అంతర్–మంత్రిత్వ శాఖల కేంద్ర బృందం. పర్యటించనుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. కేంద్ర కరువు బృందం జిల్లాలో క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను పరిశీలన చేస్తారని తెలిపారు.కేంద్ర కరువు బృందం పర్యటన వివరాలు...సోమవారం కేంద్ర కరువు బృందం జిల్లాలో పలు ప్రాంతాల్లో కరువు పరిస్థితులను పరిశీలన చేయనున్నారు. ముందుగా ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రానికి బృందం చేరుకోనుంది. 2వ తేదీన ఉదయం 10:30 గంటల నుంచి 12:00 గంటల వరకు అనంతపురం కలెక్టరేట్ లో ఉమ్మడి అనంతపురం మరియు ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన కరువు బృందం సభ్యులకు ప్రిన్సిపల్ సెక్రటరీ / డైరెక్టర్, రెవెన్యూ మరియు ఫోటో ఎగ్జిబిషన్ పై వారి బ్రీఫింగ్ ఇవ్వడం జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 12:00 గంటల 12:30 గంటల వరకు ఆత్మకూరు మండలంలోని పంపనూరు గ్రామానికి వెళ్లి 12:30 నుంచి మధ్యాహ్నం 01:15 వరకు పంపనూరు గ్రామంలో కరువుతో దెబ్బతిన్న ఆముదం గింజల పంట, కందిపప్పు, పెసరపప్పు పంటల క్షేత్ర సందర్శన, అక్కడే రైతు సేవా కేంద్రం వద్ద రైతులతో ఇంటరాక్షన్, ఉపాధి హామీ పథకం కూలీలతో ఇంటరాక్ట్, అంగన్వాడి కేంద్రం సందర్శన చేయనున్నారు. తదనంతరం ఆత్మకూరులోని పిఎ సి ఎస్ కు వెళ్లి అక్కడ 01:25 నుంచి 01:45 గంటల వరకు పశుపోషకులతో పశుగ్రాసం స్థితి మరియు పశువుల మేత గురించి సంభాషిస్తారు.ఆ తరువాత కళ్యాణదుర్గం ఆర్‌డబికి చేరుకుంటారు. అనంతరం 03:15 నుంచి 03:45 గంటల వరకు కళ్యాణదుర్గంలోని ఏపీ డెయిరీ వద్ద లోతైన భూగర్భ జలమట్టం రీడింగ్ పరిశీలన చేస్తారు. తదనంతరం అక్కడి నుంచి కంబదూరు మండలం ములకనూరు గ్రామానికి వెళ్లి సాయంత్రం 04:00 నుంచి 04:30 గంటల వరకు వ్యవసాయం మరియు హార్టికల్చర్ పరిధిలో ములకనూరు గ్రామంలో కరువుతో దెబ్బతిన్న కంది, టమాటా పంటలను సందర్శించి, రైతులతో క్షేత్రస్థాయిలో సంభాషిస్తారు. ఆ తర్వాత కేంద్ర కరువు బృందం అక్కడ నుంచి బయలుదేరి అనంతపురం చేరుకుంటారు.కేంద్ర కరువు బృందంలో వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మారే టీమ్ లీడర్‌గా, సభ్యులుగా మహాలనోబిస్ జాతీయపంటఅంచనాకేంద్రంవ్యవసాయ మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ప్రభా కాంతి, గ్రామీణ శాఖ అండర్ సెక్రటరీ వినోద్ సమంత్, వ్యయ విభాగం డిప్యూటీ డైరెక్టర్ పంకజ్‌పహాడియా,ఆంధ్రప్రదేశ్‌పర్యవేక్షణ మూల్యాంకన డైరెక్టరేట్ డైరెక్టర్ ఎన్.వి.సతీష్ సీమకుర్తి, రాష్ట్ర నోడల్ అధికారి వ్యవసాయ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్ పర్యటించనున్నారు. కేంద్ర కరువు బృందం జిల్లా పర్యటన కోసం అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

జన్మదిన వేడుకల సందర్భంగా అనాథలకు అన్నదానం

రాయదుర్గం నవంబర్ 1 మనంన్యూస్ : మణికంఠ జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథలు, అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించి మాన వత్వం, సేవాభావాన్ని చాటుకున్నారు. జన్మదిన వేడుకలను కేవలం ఆడంబరా లకు, సంబరాలకే పరిమితం చేయకుండా పేదలకు అన్నం పెట్టి వారి ముఖాల్లో ఆనందం చూడాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని ఈ కార్యక్రమంద్వారా చాటిచెప్పారు.సాటి మనిషికి సహాయం చేయడం, ఆపదలోఉన్నవారికి అండగా నిలవడం, నిరుపేదల ఆకలి తీర్చడంవంటి సేవా కార్యక్ర మాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని నిర్వాహ కులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లా డుతూ,సమాజ సేవే తమ లక్ష్యమని, మానవత్వమే తమ మార్గమని తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్నిసేవాకార్యక్రమాలు చేపడతామని పేర్కొ న్నారు. శ్రీరామ్‌ఫౌండేషన్ –రాయదుర్గంసంప్రదించవలసిన:9676324280.కావునదాతలు ఎవరైనా ఉంటే పై నంబర్ ను సంప్రదించాలని కోరారు



మహిళల నుంచి విశేష స్పందన.. కూటమి విజయంపై కాలవ ధీమా



– రాయదుర్గం పట్టణంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం నవంబర్ 1 మనంన్యూస్ : పట్టణంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం పట్టణంలోని 8వ వార్డు, కూన నాగప్ప సుంకమ్మ పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పురుషుల కంటే మహిళలు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం శుభపరిణామమనిపేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న తల్లికి వందనం, ఉచిత వంటగ్యాస్ సిలిండర్ల పథకం, మహిళలు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి సంక్షేమ పథకాల ఫలాలను ప్రత్యక్షంగా పొందుతున్న అక్క చెల్లెమ్మలు ఎంతో అభిమానంతో ఉదయాన్నే తమ ఇంటి పనులను పక్కనపెట్టి ఓటు వేయడానికి తరలిరావడంసంతోషంగాఉందన్నారు. వారందరికీ చేతులెత్తినమస్కరిస్తున్నాననితెలిపారు. ఇంటిల్లిపాది బాధ్యతలను నిర్వర్తించే మహిళలకు ఉదయం వేళ ఎన్నో పనులు ఉంటాయని, అయినప్పటికీ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం తమ బాధ్యతగా గుర్తించి పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలపడం, ఆయన పాలనకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కునువినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలోఎన్నడూలేనివిధంగాఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రత, పకడ్బందీ ఏర్పాట్ల మధ్య పోలింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో తాము ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలకు దిగలేదని, ఇతర పార్టీల అభ్యర్థులు కూడా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకుని ప్రశాంత వాతావరణంలోప్రచారం నిర్వహించుకునే అవకాశం కల్పించామని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించామని, రాయదుర్గం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయగలమన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించామని



వివరించారు. తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి టంకశాల హనుమంతు మంచి వ్యక్తిత్వం కలిగిన నాయకుడని, జీవితంలో ఎన్నో కష్టాలను అధిగమించి స్వశక్తితో ఎదిగిన వ్యక్తి అని ఎమ్మెల్యే కాలవ కొనియాడారు. ఆయనతో పాటు కూటమి తరఫున పోటీ చేస్తున్న అన్ని వార్డుల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరినప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఇంటింటి ప్రచారానికి వెళ్లిన సందర్భాల్లో ప్రజలు సాదరంగాస్వాగతంపలికి తమను ఆశీర్వదించారని తెలిపారు.ప్రజలనుంచిలభించినఆదరణ, స్పందననుచూస్తుంటేఈఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఓటర్లుతప్పకుండా ఆశీర్వదిస్తారన్న పూర్తి విశ్వాసం తమకుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డబ్బిడి శివ, బుదురు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేయండి





అత్తకూరు నవంబర్ 1 మనంన్యూస్ : సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టిడిపి నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఆదివారం మండల కేంద్రం అత్తకూరులోని ఎస్సీ కాలనీ జయరాం కాలనీ ఈశ్వర దేవాలయం సమీప కాలనీలో టిడిపి పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు ఉరుముల మారెక్క పలమాసి సూర్యనారాయణ లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు కరపత్రాల పంచుతూ తమకు మద్దతు పలికే ఓటువేయాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కందుల ఓబుల పతిగుజ్జులరామదాసు మందహక్కున్నా మూడిండ్ల అదేప్ప వెంకటేశులు సప్పిడిరాముతిక్కస్వామినారాయణ మహేష్ రెడ్డినరసింహారెడ్డి రవీంద్రారెడ్డి ఉరుముల ఓబులేసు ఏకాంత యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

వివాహ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



చెన్నేకొత్తపల్లి నవంబర్ 1 మనంన్యూస్ : మండలంలోని పైలబోయలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తన్నీరు వెంకట రాముడు (భలేరాముడు) కుమార్తె వరదమ్మ గారి స్వాతి, వరదమ్మ గారి సోమశేఖర్ రెడ్డిల కుమార్తెవధువు కావ్య, వరుడు లక్ష్మిరెడ్డి వివాహ వేడుక పైలబోయలపల్లి గ్రామ సమీపమున ఉన్న చిన్న వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు నిర్వహించగాఈవివాహకార్యక్రమానికి రాప్తాడునియోజకవర్గం శాసనసభ్యురాలు పరిటాల సునీత ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండు ఓబులేసు, స్థానిక టిడిపి నాయకులు ఓబిరెడ్డి తదితరులు ఎమ్మెల్యే పరిటాల సునీత వెంట ఉన్నారు.

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో 77.09 శాతం పోలింగ్...



ప్రశాంతంగా ముగిసిన పోలింగ్.. బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం







ధర్మవరం నవంబర్ 1 మనంన్యూస్ : ధర్మవరం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. పట్టణంలోని ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 1,06,250 మంది ఓటర్లకు గాను 81,908 మంది ఓటు వేయడంతో 77.09 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణయ్య వెల్లడించారు.

ఓటర్లకు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం... పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

ఎస్పీ పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు...ధర్మవరం పట్టణంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక పోలీసు బలగాలతో నిఘాఏర్పాటుచేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు జరగకుండా పటిష్ట బం దోబస్తు నిర్వహించారు. పోలీసుల సమర్థవం తమైన చర్యలతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

అభ్యర్థుల్లో ఫలితాల ఉత్కంఠ...పోలింగ్ ముగియడంతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. ఎన్నికల ఫలితాలపైఅభ్యర్థులు, రాజకీయపార్టీలనాయకుల్లో ఉత్కంఠనెలకొంది. పట్టణంలో ఏ పార్టీకి ప్రజలు పట్టం కట్టారనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.







ఎంపీటీసీ అభ్యర్థి మాడెం సూర్యనారాయణ రెడ్డి విస్తృత ప్రచారం

చెన్నేకొత్తపల్లి నవంబర్ 1 మనంన్యూస్ : సికె పల్లి ఎంపీటీసీ 1వ స్థానం అభ్యర్థి మాడెం సూర్యనారాయణ రెడ్డి సికె పల్లి బీసీ కాలనీ మరియు పంచాయతీ వ్యాప్తంగా ఉన్న ఓటర్లను ప్రతి ఒక్కరిని కలసి ఓట్లు అభ్యర్థించారు. అలాగే టిడిపి మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి సతీమణి జడ్పిటిసి అభ్యర్థిని శివలక్ష్మికి మద్దతుగా ఓటర్లను అభ్యర్థించారు. గ్రామీణ ప్రాంతాలలో రహదారులు, త్రాగునీరు, విద్యా, గ్రామీణ మౌలిక సదుపా యాలు మరియు అభివృద్ధి కి ప్రాధాన్యతనిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రచారం నిర్వహించారు. టిడిపి నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



కరవు మండలంగా రాయదుర్గం : సీఎంకు కాలవ కృతజ్ఞతలు

రాయదుర్గం నవంబర్ 1 మనం న్యూస్ : రాయదుర్గం రూరల్,మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాయదుర్గం రూరల్ మండలం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల మొదటి విడతలో ఈ మండలాన్ని అధికారులు ప్రకటిం చలేకపోయారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, విత్తనం వేసిన అనంతరం తాజా పరిస్థితులకుసంబంధించిన వివరాలను అధికారుల ద్వారా సేకరించి ముఖ్యమంత్రికి వివరించామన్నారు.తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి కార్యాలయం, వ్యవసాయ విపత్తుల శాఖ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశాయని తెలిపారు. రెండో విడత ప్రతిపాదనల కింద తాజాగా జీవో నంబర్ 5 ద్వారా శనివారం రాయదుర్గం రూరల్ మండలాన్ని తీవ్ర కరువు మండలంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.రైతుల కష్టాలను



గుర్తించి ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు, వ్యవసాయ శాఖ అధికారులకు రాయదుర్గం మండల ప్రజలు, రైతుల తరఫున కాలవ శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నెహ్రూ నగర్ పాఠశాలలో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



ధర్మవరం నవంబర్ 1 మనంన్యూస్ : ధర్మవరం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని నెహ్రూ నగర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారు ఓటు వేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగం



అనంతపురం,కలెక్టరేట్ నవంబర్ 01 మనంన్యూస్ : ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రసమాచార(ఆర్.టి.ఐ) కమిషనర్ గాజుల అదెన్న, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రెండవ సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అనంతపురం నగరంలోని డివిజన్ నంబర్ 34, పోలింగ్ స్టేషన్ నంబర్ 34/4లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆయన సతీమణి జీ. పద్మావతి , కుమారుడు జీ. నితీశ్ కుమార్ కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా గాజుల అదెన్న మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరూ ఆదివారం సెలవు దినమని ఇంటి వద్దనే ఉండిపోకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములై రాజ్యాంగం మనకు కల్పించిన అమూల్యమైనఓటుహక్కును ప్రతిఒక్కరూతప్పనిసరిగావినియో గించుకోవాలని పిలుపునిచ్చారు.ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా, నిర్భయంగా, స్వేచ్ఛగా తమఓటుహక్కును వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నగరంలో మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించి జాయింట్ కలెక్టర్



అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 1 మనంన్యూస్ :అనంతపురం నగరంలోని అరవింద్ నగర్‌లో ఉన్న ఎస్.కే.డి మున్సిపల్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్స్ 36/1, 36/2 ఉ36/3 లలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్‌కలెక్టర్‌మాట్లాడుతూమున్సిపల్ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పలు సూచనలు జారీ చేశారు.

నేడు ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేయనున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



చెన్నేకొత్తపల్లి నవంబర్ 1 మనంన్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల ప్రచార కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు పరిటాల సునీత నేడు ముష్టి కోవెల,న్యామద్దల, చెన్నేకొత్తపల్లి,వెంకటంపల్లి గ్రామాలకు విచ్చేయునున్నట్లు టిడిపి మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పిటిసి అభ్యర్థి, ఎంపీటీసీల అభ్యర్థులు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

ధర్మవరం మున్సిపల్ పీఠం ఎవరికి దక్కనుంది...?

■ పోలింగ్ బాక్సుల్లో ప్రజా తీర్పు.. అభ్యర్థుల్లో పెరుగుతున్న ఉత్కంఠ! ■ సాఫీగా ముగిసిన పురపోరు.. చైర్మన్ పీఠంపై సర్వత్రా ఆసక్తి

ధర్మవరం నవంబర్ 1 మనం న్యూస్ :

ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిని వరించనుంది? పట్టణ ప్రజలు ఎవరికి పట్టం కట్టారు? ఎవరిని గద్దెపై కూర్చోబెట్టనున్నారు? ఎవరికి రాజకీయ షాక్ ఇవ్వనున్నారు? ప్రస్తుతం ధర్మవరం పట్టణంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ కొనసాగుతోంది. ఆదివారం జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అభ్యర్థుల భవితవ్యం పోలింగ్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. ప్రజా తీర్పు వెలువడే సమయం కోసం రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. హోరాహోరీగా సాగిన ప్రధాన పోటీ...ధర్మవరం మున్సిపల్ స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పరిసే సుధాకర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాచర్ల ఆంజనేయులు (అంజి) బరిలో నిలిచారు. ఇరువురు అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ హోరాహోరీగా సాగింది. కానీ కూటమి అభ్యర్థి పరిసే సుధాకర్ కు చైర్మన్ వరిస్తుందని ఓటర్ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి తమ అభ్యర్థులకు మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు. పట్టణంలోని48వార్డుల్లోనూరాజకీయ వాతావరణం వేడెక్కగా, ఓటర్లు మాత్రం తమ నిర్ణయాన్ని గోప్యంగాఉంచుతూ పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. 48 వార్డులు.. 135 పోలింగ్ బూతులు...





ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డులకు సంబంధించి 135 పోలింగ్ బూతుల్లో ఎన్నికల నిర్వహణ చేపట్టారు. మొత్తం 1,06,250 మంది ఓటర్ల లో 81,098 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ సాఫీగా కొనసాగింది. ఈ ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని ప్రత్యక్షంగా ఓటర్లు ఎన్నుకోవడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. దీంతో కేవలం వార్డు అభ్యర్థుల గెలుపోటములపైనే కాకుండా, చైర్మన్ పీఠాన్ని ఎవరు అధిరోహిస్తారనే అంశంపై కూడా ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

ఓటరు తీర్పు.. రాజకీయ భవితవ్యం...! ఆదివారం జరిగిన పోలింగ్‌లో ఓటర్లు తమ ఓటు ద్వారా ఎవరి వైపు మొగ్గు చూపారన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఇద్దరు ఒకే సామాజిక అభ్యర్థులతో పాటు, ఒకరు అధికార పార్టీ పక్షాన.. మరొకరు ప్రతిపక్ష పార్టీ తరపున పోటీలో నిలిచారు. అధిక శాతం అధికార పక్షాన నిలిచిన తెలుగుదేశం అభ్యర్థికే గెలుపు గుర్రాలెక్కి అవకాశాలు ఉన్నట్లు లెక్కలు వేస్తున్నారు. పట్టణ అభివృద్ధి, స్థానిక సమస్యలు, రాజకీయ పార్టీలపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు ఈ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం చూపాయన్నది ఫలితాల అనంతరం స్పష్టమయ్యే అవకాశం ఉంది. పోలింగ్ ముగియడంతో ఇరు పార్టీల అభ్యర్థులు తమ విజయావకాశాలపై అంచనాలు వేసుకుంటున్నారు. తమకు అనుకూలంగా ఓటింగ్ జరిగిందని ఇరువర్గాలు భావిస్తుండటంతో రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగింది.

పోలింగ్ బాక్సుల్లో ప్రజా తీర్పు సిద్ధం! ప్రజాస్వామ్యంలో ఓటరు తీర్పే అంతిమం. ప్రచారంలో ఎవరు ముందున్నారు? ఏ పార్టీకి ప్రజల్లో ఎక్కువ ఆదరణ లభించింది? ఏ అభ్యర్థి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు? అనే ప్రశ్నలకు సమాధానం పోలింగ్ బాక్సుల్లో నిక్షిప్తమై ఉంది. ధర్మవరంమున్సిపల్‌చైర్మన్ పీఠంపరిసే సుధాకర్‌ను వరించనుందా?లేకకాచర్లఆంజనేయులు (అంజి) కు పట్టణ ప్రజలు పట్టం కట్టనున్నారా? అన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మొత్తానికి ధర్మవరం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినా, రాజకీయ ఉత్కంఠ మాత్రం కొనసాగుతోంది. ఓటరు తీర్పు ఎవరికి అనుకూలంగా ఉండనుంది? ధర్మవరం మున్సిపల్ పీఠంపై ఎవరు ఆసీనులు కానున్నారు? అన్నది తేలాలంటే ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

రొళ్ల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి శ్రావణి ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీ గెలిపించండి

– రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ పాండురంగప్ప



రొళ్ల,నవంబర్ 01,మనంన్యూస్: ఇదే నెల 5న గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా రొళ్ల మండలం కూటమి టీడీపి జడ్పీటీసీ అభ్యర్థి శ్రావణి, హులికుంట ఎంపీటీసీ శంకరప్ప, దొడ్డేరి ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి లను అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా టీడీపి రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వివిఎం పాండురంగప్ప తెలిపారు. జడ్పీటీసీ అభ్యర్థి, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ రొళ్ల మండలంలోని హులికుంట, దొడ్డేరి పంచాయతీ గ్రామాలలో కూటమి టిడిపి ఆధ్వర్యంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు, కూటమి నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రొళ్ల మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందిస్తున్న విషయం తెల్సిందే. కావున ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ప్రజలను పాండురంగప్ప కోరారు. ఈ కార్యక్రమంలోటిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



టీడీపీ అభ్యర్థులు ముమ్మర ప్రచారం

■ మరసలపల్లిలో పలువురు పార్టీలో చేరిక
■ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా : జడ్పీటీసీ అభ్యర్థి రంగారెడ్డి
■ అభివృద్ధి చేసి చూపిస్తాం : లక్ష్మీనారాయణ యాదవ్



చిలమత్తూరు, నవంబర్ 01, మనం న్యూస్ : ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండడంతో మండల పరిధిలో టీడీపీ అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. జడ్పీటీసీ అభ్యర్థి రంగారెడ్డి, ఎంపీపీ అభ్యర్థి భర్త లక్ష్మీ నారాయణ యాదవ్ మరసలపల్లి పంచాయతీలో ఆదివారం విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ముద్దిరెడ్డిపల్లి, మరసలపల్లికి చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వెంకట్రామిరెడ్డి, సాకలి పెద్ద ఆంజనేయులు, చిన్న ఆంజనేయులు తదితర 10 కుటుంబాలకు చెందిన వ్యక్తులను రంగారెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్ పార్టీలోకి ఆహ్వానించి, టీడీపీకండువా కప్పారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ.. తనకు పదవి ఉన్నా, లేకున్నా నిరంతరం కార్యకర్తలకు, ప్రజలకు అందు బాటులో ఉన్నానని గుర్తు చేశారు. జడ్పీటీసీగా గెలిపిస్తే మండల ప్రజలకు మరింత చేరువై, ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రెండున్నరేళ్ళ కూటమిప్రభుత్వంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలుచేశామనిచెప్పారు. ఎమ్మెల్యే నందమూరిబాలకృష్ణసహకారంతో మండలానికి మరిన్ని నిధులు తీసుకొస్తామని హామీ వ్యక్తం చేశారు. సీనియర్ నాయకుడు లక్ష్మీ నారాయణ యాదవ్ మాట్లాడుతూ తాము మండల వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి, పేదలకు నిరం తరం అందుబాటులోఉన్నామనిపేర్కొన్నారు. జడ్పీ టీసీగా రంగారెడ్డిని, ఎంపీటీసీగా విజయలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅశ్వర్థప్ప, రామకృష్ణారెడ్డి, చెన్నకేశ వరెడ్డి, రజనీకాంత్, బయపరెడ్డి, వేమనారాయణ, అంజి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మనిషి జన్మించడం జీవితం ప్రారంభం కాదు

▪ అజ్ఞానం నుండి జ్ఞానానికి ప్రయాణం ప్రారంభమైనప్పుడు జీవితం మొదలవుతుంది ▪ పాటకులకోసం "మనం"ప్రత్యేక కథనం



మడకశిర,నవంబర్ 01,మనంన్యూస్: మనిషి జన్మించడం జీవితం కాదు. అజ్ఞానం నుండి జ్ఞానానికి ప్రయాణం ప్రారంభమైనప్పుడు అసలైన జీవితశీ ప్రారంభమవుతుంది. అజ్ఞానంనుండి జ్ఞానానికి మనిషి చిన్నప్పటి నుండి నేనే శరీరం,ఇది నాది అది నాది అనే భావంతో పెరుగుతాడు. ఈ "నేను" అనే భావమే అహంకారం.తాత్విక దృష్టిలో చూస్తే, ఈ అహంకారమే అన్ని బాధలకు మూలం.భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన సమత్వ బుద్ధి సుఖదుఃఖాలను సమంగా చూడడం జీవితం యొక్క మూల సూత్రం.సుఖం వచ్చినప్పుడు "ఇది శాశ్వతం" అనుకోవడం అజ్ఞానం.దుఃఖం వచ్చినప్పుడు "ఇది ఎప్పటికీ పోదు" అనుకోవడం కూడా అజ్ఞానం.ఇవి రెండూ తాత్కాలికం అని గ్రహించినప్పుడు జ్ఞానం ప్రారంభమవుతుంది.ధర్మం అంతరంగ పరిశుద్ధి ధర్మం అనేది బయటి నియమం కాదు. అది మనసు యొక్క సహజ స్వభావం.నీతి, కరుణ, క్షమ, సత్యం ఇవి మనసు సహజ లక్షణాలు. మనసు కోపంతో, అసూయతో, ద్వేషంతో కప్పబడి ఉన్నప్పుడు ధర్మం కనిపించదు.మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు ధర్మం సహజంగా వెలుగుతుంది.ధర్మ జీవనంఅంటే మనసుకు, మాటకు, పనికి ఏకత్వం ఉండడం స్వార్థం తగ్గించడం బాధ్యతతో జీవించడం ఎవరిని నొప్పించకుండా ఉండడం ఇది కేవలం నైతికత కాదు ఇది ఆత్మ శుద్ధి.కష్టాల పాత్రకష్టాలు శాపం కాదు శిక్షణ.బాధలు శత్రువు కాదు గురువు.మనిషి జీవితంలో నష్టాలు, అపజయాలు, అవమానాలు వచ్చినప్పుడు అతని అహంకారం కొద్దిగా కరిగిపోతుంది. అహంకారం తగ్గిన చోట జ్ఞానం పెరుగుతుంది.ఒక విత్తనం నేలలో పాతిపెట్టబడినప్పుడు అది చీకటిలో ఉంటుంది.కానీ అదే చీకటి దానిని మొలకెత్తిస్తుంది.అలాగే బాధలు మనిషిని లోతుగా మార్చుతాయి.నిజమైన స్వేచ్ఛ మనిషి "నాకు ఎలాంటి కష్టం రావద్దు" అనుకుంటాడు.కానీ నిజమైన స్వేచ్ఛ అంటే కష్టం వచ్చినా మనసు కదలకుండా ఉండడం.సమత్వం అంటే ఏమిటి? విజయం వచ్చినా గర్వం లేకపోవడం అపజయం వచ్చినా నిరాశలో మునగకపోవడం ప్రశంస వచ్చినా మత్తెక్కకపోవడం నింద వచ్చినా కుంగిపోకపోవడం ఈ స్థితి సాధించినవారే నిజంగా జీవితం ప్రారంభించినవారు.ఆత్మజ్ఞానం జీవిత లక్ష్యం మనిషి జీవిత లక్ష్యం ఒకటే తన అసలు స్వరూపాన్ని తెలుసుకోవడం. మనిషి శరీరం కాదు.మనిషి మనసు కాదు.అతను ఆలోచనలు కాదు.ఇవన్నీ మారుతాయి.మారనిది సాక్షి భావం.మన ఆలోచనలు వస్తుంటాయి, పోతుంటాయి.మన భావాలు




మారుతుంటాయి.కానీ వాటిని గమనిస్తున్న "ఏదో ఒకటి" ఉంది.అదే ఆత్మ.ఆ సాక్షి స్థితిలో నిలబడినప్పుడు జీవితం బాధలతో కాదు బోధతో నిండుతుంది.జీవితం బయట పరిస్థితులు సర్దుకోవడం కాదు.మన లోపలి అలజడులు సర్దుకోవడం.ధర్మంతో జీవించడం, సమత్వంతో ఉండడం, ఆత్మను తెలుసుకోవడం ఇవే జీవితం యొక్క మూడు స్తంభాలు.కష్టాలు లేకుండా జీవించడం కాదు కష్టాల మధ్య ప్రశాంతంగా జీవించడం నేర్చుకోవడం జీవితం.



సమాచార సేకరణ: కె. సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్ట్ తమ్మడేపల్లి అమరాపురం మండలం.

గలిబిపల్లిలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న లేపాక్షి టీడిపి పంచాయతీ అధ్యక్షుడు గోవిందు



లేపాక్షి, నవంబర్ 01, మనంన్యూస్: లేపాక్షి మండలంలోని గలిబిపల్లి గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గ్రామస్థులు, వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేడుకల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో లేపాక్షి పంచాయతీ అధ్యక్షుడు గోవిందు, తెలుగు యువత అధ్యక్షుడు ఎన్.బి.కె. మూర్తి, బుల్లెట్ రవి, ఎంపీటీసీ-4 అభ్యర్థి శివశంకర్ గౌడ్, రాము (104), సురేష్, అశోక్, శీనా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం యుగయుగాలుగా సమాజానికి ధర్మం, నీతి, న్యాయం వంటి విలువలను బోధిస్తోందని పేర్కొన్నారు. ఆయన చూపిన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. అనంతరం వాల్మీకి సోదరులకు, గ్రామ ప్రజలకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి విశేష అలంకరణ పూజలు

- ఆలయ ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వరస్వామి



అమరాపురం,నవంబర్ 01, మనంన్యూస్: నొళంబరాజులు పాలించిన అతి పురాతనమైన ప్రసిద్ధి గాంచిన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వరస్వామి వారికి ఆదివారం విశేష అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామితెలిపారు. ఉదయం స్వామి వారికీ వివిధ అభిషేకములు, పంచామృతభిషేకం జరిపి, వివిధపూలు, పూలహారాలతో విశేష అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలోఈ ప్రాంతావాసులే కాకా ఉమ్మడి అనంతపురముజిల్లా,కర్నాటకలోనివివిధ ప్రాంతాలకుచెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం విశేషం.

గుడిబండ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి సన్నమ్మనాగరాజును అఖండ మెజార్టీతో గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్



మడకశిర,నవంబర్ 01,మనంన్యూస్: ఇదే నెల 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా గుడిబండ మండలం కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి సన్నక్క నాగరాజు,తో పాటు ఎంపీటీసీ అభ్యర్థుల అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల విజయం ఆకాంక్షిస్తూ గుడిబండ మండలం తన స్వగ్రామం కరికెరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జడ్పీటీసీ అభ్యర్థి సన్నమ్మ నాగరాజు, ఎంపీటీసీ అభ్యర్థి గోవిందప్పల గెలుపే లక్ష్యంగా ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి మళ్ళీ ప్రారంభం కావాలంటే, అవినీతి రహిత పాలన కోసం, ప్రతి ఒక్కరు మార్పు కోరుకుంటూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి సన్నమ్మ నాగరాజు, ఎంపీటీసీ అభ్యర్థుల హస్తం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీ తో గెలిపించాల్సిందిగా మాజీ ఎమ్మెల్యే కరికెర





సుధాకర్ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి గోవిందప్ప కాంగ్రెస్ పార్టీ మండల కన్వినర్ మందలపల్లి నాగరాజు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కేపీ సత్యనారాయణ ప్రసాద్,నాయకులు హిరెతుర్పి శ్యామసుందర్, హనుమంతరాయప్ప, సన్నచిత్తప్ప, దాసరపల్లి మంజునాథ్, వెంకటరమణ ప్ప, జయరామిరెడ్డి, రంగస్వామి, నాగరాజు, గోవర్ధన్, ఎన్. రంగనాథ్, పీ.జె.భీమప్ప,కేకేతిప్పేస్వామి,జీ.ఎన్. లక్ష్మీనరసప్ప, సికే చంద్ర, కే. చంద్ర,జీ కదురప్ప, రంగనాథప్ప, నరసింహప్ప, కరికెర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

చేసేదే చెప్తాం చెప్పేదే చేస్తాం..

కూటమి జడ్పీటీసీ,ఎంపీటీసీ అభ్యర్థుల ప్రచారంలో జజ హరి..



సోమందేపల్లి టౌన్ నవంబర్ 1 మనంన్యూస్ : రాష్ట్రం లో అభివృధి ఎలా పరుగుపెడుతోందో ప్రపంచం అంతా చూస్తోంది,మేము మాట ఇచ్చాం అంటే చేసి తీరుతాం చెప్పింది చేస్తాం చెప్తున్నది కూడా చేస్తాం అన్నారు టీడీపీ నాయకులు సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మాస్టర్ వీవర్ సీసీఅన్నారు.ఆదివారం సోమందేపల్లిలోని సప్తగిరికాలని లో ఆంజనేయస్వామి కట్ట దగ్గర పూజలు చేసి ఎంపీటీసీ ఎన్నికల కోసం ప్రచారం మొదలెట్టారు. కూటమి జడ్పీటీసీ అభ్యర్థి జయంతి సిద్ధలింగప్ప,ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్ నీ,14 మంది ఎంపీటీసీ లను గెలిపించండి అంటూ ప్రజలను ఓటర్లను కోరారు. 3వ బ్లాక్ ఎంపీటీసీ అభ్యర్థి డిఆర్సోమశేఖర్, ఒకటో ఎంపిటిసి సాయిలీలా సతీష్ తరుపున ఓటర్లను ఓటు అడిగారు.కూటమి ప్రభుత్వం క్రమశిక్షణకుమారుపేరుఅని,వారిలాగా చొక్కాలు మడత పెట్టడం,ఛాలెంజులు చేయడం మేము చేయము అన్నారు,మంచి మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మన పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచార పూర్వంలో సిసి హరికి అన్నివర్గాల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ప్రచారంలో రంగన్న గోపాల్, పల్లా నరసింహ, గట్టు మహేంద్ర,ఆకుల అనిల్ పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరంలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు...

48 వార్డుల్లో పటిష్ట పోలీసు బందోబస్తు.. 80,918 మంది ఓటు హక్కు వినియోగం



ధర్మవరం నవంబర్ 1, మనంన్యూస్ : మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా చోటుచేసుకున్న ఘర్షణల నేపథ్యంలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ నేతృత్వంలో ధర్మవరం పట్టణంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలోని 48 వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.11వ వార్డులో జనసేన అభ్యర్థి శ్యామ్‌కుమార్, బీజేపీ అభ్యర్థి జూటూరు వెంకటేష్ మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా జిల్లా ఎస్పీ బృందం





చర్యలు చేపట్టింది. పట్టణవ్యాప్తంగా 80,918 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు చేపట్టిన పటిష్ట భద్రతా చర్యలపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జనసేన అభ్యర్థి ఎన్నికల విస్తృత ప్రచారం



చిలమత్తూరు, నవంబర్ 01,మనంన్యూస్ : మండలంలోని మేజర్ పంచాయతీ చిలమత్తూరు 3వ సెగ్మెంట్ కూటమి తరుపున జనసేన అభ్యర్థి చిన్నా ప్రవీణ్ కుమార్ ఆదివారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆదేపల్లి, ఆదేపల్లి తాండలలో ఇంటింటికీ వెళ్లి గ్లాజు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి రమణ, బిజెపి కన్వీనర్ శ్రీనివాసులు, అగ్గి శ్రీనివాసులు, వడ్డీ చంద్రమోహన్, విశ్వనాథ్ రెడ్డి, ఆంజనేయులు, శివప్ప, నారాయణస్వామి, గంగాధరప్ప, లక్ష్మీనారాయణప్ప తదితర టిడిపి, బీజేపీ మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.



గొంగటిపల్లిలో వైఎస్సార్‌సీపీ ప్రచార జోరు..

- అభ్యర్థికి మద్దతుగా రంగంలోకి దిగిన యువనాయకుడు ఎం. వినయ్ ప్రతాప్



లేపాక్షి, నవంబర్ 01, మనం న్యూస్: లేపాక్షి మండలంలో ఎంపీటీసీ ఎన్నికలప్రచారంఊపందుకుంది.లేపాక్షిఎంపీటీసీ 4వస్థానంనుంచి వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థికి మద్దతుగా గొంగటిపల్లి ప్రాంతంలో పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో లేపాక్షి యువ నాయకుడు ఎం. వినయ్ ప్రతాప్ చురుగ్గా పాల్గొని అభ్యర్థి తరఫున ఓటర్లను కలుస్తూ ప్రచారం సాగించారు.ఈ సందర్భంగా ఎం. వినయ్ ప్రతాప్ స్థానిక ప్రజలను, ఓటర్లను కలిసి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యువ నాయకుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్రపోషిస్తున్న వినయ్ ప్రతాప్ ప్రచారంలో పాల్గొనడం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది.ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో గొంగటిపల్లి ప్రాంతంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సమన్వయంతో ప్రచారాన్ని కొనసాగిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీరుగంటి శీనా, ఇతర పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రొళ్లలో తొలిరోజు 50మంది ఆఖరి రోజు 08 మొత్తం 58 పోస్టల్ బ్యాలెట్ వినియోగం

- రొళ్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి అమర్

రొళ్ల, నవంబర్ 01,మనంన్యూస్: ఇదేనెల 5 న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా రొళ్ల మండలంలో మొత్తం 58మంది ప్రభుత్వ ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు రొళ్ల మండలం ఎన్నికల రిటర్నిశీగ్ అధికారి జి. ఎస్. అమర్, ఎంపీడీఓ వై. నాగేశ్వరావు లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రొళ్ల మండలంలోని ప్రభుత్వ ఉద్యోగస్తులు ఎన్నిక విధులలో పాల్గొనేవారు తొలిరోజు శుక్రవారం 50మంది, ఆఖరి రోజైన ఆదివారం 8మంది మొత్తం 58 మంది ప్రభుత్వ ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఏకగ్రీవాలు

- ఏడు స్థానాల్లోనే నీళ్లు తాపించాలి
- జడ్పీటీసి ఎంపీపీలు మావే
- వైసీపీ నాయకులు యుద్ధ సైనికుల . పనిచేయడం హర్షినియం
- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు నవంబరు 01 మనం న్యూస్ : స్థానిక ఎన్నికలలో వైసిపి పార్టీ విజయం సాధిస్తుందన్న భయంతో పరిటాల కుటుంబం అడ్డదారిలో ఏకగ్రీవాలకు పాల్పడిందని రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విమర్శించారు ఆదివారం మండల పరిధిలోని బి యాలేరు గ్రామంలో వైసిపి పార్టీ ఇంటింట ప్రచారం నిర్వహించారు తోపుదుర్తి బ్రదర్స్ చంద్రశేఖర్ రెడ్డి ప్రకాష్ రెడ్డిలు హాజరై వైసీపీ నాయకుల తో కలిసి ఓటర్లను అభ్యర్థించారు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జడ్పీటీసి అభ్యర్థి బిల్లే భారతి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో ఇప్పటికీ మించిపోలేదు జడ్పిటిసి ఎంపీపీ స్థానం మనవే ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదు 11 స్థానాల్లో ఎన్నికలు జరిగి ఉంటే వైసిపిదే శాసనం అని ధైర్యం చెప్పారు ప్రస్తుత ఈ ఏడు ఎంపీటీసీ స్థానాల్లో కూడా ఆయా గ్రామాల్లోని వైసీపీ నాయకులు పి యాలేరులో పొన్నపాటి ప్రకాష్ రెడ్డి పి సిద్ధరాంపురం తలుపూరీరు వడ్డిపల్లి తోపుదుర్తి గోరు దిండ్ల సనప బి యాలేరు గ్రామాలలోని వైసీపీ నాయకులు యుద్ధ సైనికుల పనిచేస్తు టిడిపి నాయకులకు నిద్ర పట్టకుండా ఏడు చెరువుల నీళ్లు తాగిస్తున్న విషయం టిడిపి నాయకులు మరవకూడదన్నారు ప్రతి గ్రామంలో వైసీపీ నాయకులు సమస్వయంతో ప్రతి ఇంట సందర్శించి వైసీపీ పాలనలో చేసిన సంక్షేమం తెలియజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లకు తెలియజేయాలన్నారు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు కార్యక్రమంలో మాజీసర్పంచ్ పార్వతమ్మనాయకులు బిల్లే ముత్యా లప్ప వాసు దేవరెడ్డిచిన్ననరసింహారెడ్డిమల్లికార్జునరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి బాల పోతున్న స్థానిక నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు పాల్గొన్నారు



అమరాపురంలో ముగిసిన పోస్టల్ బ్యాలెట్ వినియోగం

- ఆఖరి రోజు 15 మంది ఉద్యోగస్తులు బ్యాలెట్ వినియోగం
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫీజుల్లా

అమరాపురం, నవంబర్ 01, మనంన్యూస్: ఇదే నెల 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగం ఆఖరి రోజైన ఆదివారం 15మంది ప్రభుత్వ ఉద్యోగస్తులుపోస్టల్ బ్యాలెట్స్ లను వినియోగించు కున్నట్లు అమరాపురం మండలం ఎన్నికల రిటర్నిశీగ్ అధికారి సయ్యద్ హఫీజుల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ప్రభుత్వ ఉద్యోగస్తులు ఎన్నికల విధులలో పాల్గొనేవారు తొలిరోజు శుక్రవారం 107మంది ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోగా, ఆఖరి రోజైన ఆదివారం అమరాపురం 1,02. అమరాపురం 2,02. బసవనపల్లి 04.హలుకురు 01.కె. శివరం 02.నిద్రగట్ట 01.వలస 02.వి.అగ్రహారం01.మొత్తం 15 మంది ప్రభుత్వ ఉద్యోగస్తులు తమ పోస్టల్ బ్యాలెట్ లను వినియో గించుకున్నట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. కార్యక్రమంలోఎంపీడీఓ డి. రామా రావు, కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు



మడకశిరలో ప్రశాంతంగా ముగిసిన నగరపంచాయతీ ఎన్నికలు

- మొత్తం ఓటర్లు 17,337 పోలైన ఓట్లు 13,517
- పోలింగ్ శాతం 77.97 శాతం
- కమిషనర్ మురళిధర్

మడకశిర, నవంబర్ 01,మనంన్యూస్: ఆదివారం జరిగిన నగరపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ డి. మురళిధర్‌మాట్లాడుతూ మడకశిర నగరపంచాయతీ పరిధిలో మొత్తం ఓట్లు 17,337.వీటిలో పురుషులు 6,641.మహిళలు 6,875 ఉండగా ఆదివారం జరిగిన రన్నికల పోలింగ్ లో 13,517 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. పోలింగ్ శాతం 77.97% కాగా, మిగతా 3,820 మంది ఓటర్లు



మిగిలి పోయారన్నారు.నగర పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో‌ప్రజలుఊపిరి పీల్చుకున్నారు.జిల్లాఎస్పీఎస్.సతీష్‌కుమార్‌ఆదేశాల మేరకు,పెనుకొండ డిఎస్పీ ఎం.శివప్రసాద్‌ఆధ్వ ర్యంలో మడకశిర అర్బన్ సీఐ జి. శివరాముడు, రూరల్ సీఐ ఏ.రాజ్‌కుమార్,ఎస్ఐలుఎస్.వలీ బాషా,నగేష్ బాబు,రంగడుయాదవ్, నరసింహుడు, కృష్ణారెడ్డి తమ పోలీసు సిబ్బందితో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.నగరపంచాయతీఎన్నికలు సజావు గాజరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కమిషనర్ మురళిధర్‌ప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు.

అమరాపురం కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి శివరుద్రప్ప ఎంపీటీసీ అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా ప్రచార హోరు

- హారతులునిచ్చి ఆదరించిన ఓటర్లు మహిళలు



అమరాపురం, నవంబర్ 01,మనంన్యూస్: ఇదే నెల 5న గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా అమరాపురం మండలంలో కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి ఎల్. శివరుద్రప్ప, ఎంపీటీసీ సభ్యులు విజయమే ధ్యేయంగా కూటమి టిడిపి శ్రేణులు ఎన్నికల ప్రచారంను ముమ్మరం చేశారు. మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, తమ్మడేపల్లి పంచాయతీ గ్రామాలలో ఆదివారం జడ్పీటీసీ అభ్యర్థి శివరుద్రప్పతో పాటు ఎంపీటీసీ అభ్యర్థులు,టిడిపి మండల కన్వీనర్ ఇ. కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు ఎన్. గణేష్, మాజీ జడ్పీటీసీ కె. నరసింహమూర్తి, టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు పిఎస్ మారుతి ప్రసాద్, తదితరులు టిడిపి కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలసి పార్టీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.గ్రామాల్లో శివరుద్రప్పకు మహిళలు హారతులుపట్టి స్వాగతం పలుకుతూ ప్రతి ఒక్కరు దీవించడంవిశేషం.అదేవిదంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు విజయమే లక్ష్యంగా తమ్మడేపల్లి పంచాయతీలో మోటార్ సైకిళ్ళతో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి





శివరుద్రప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న విషయం తెల్సిందేనన్నారు. గ్రామాల్లో మరింత అభివృద్ధి జరగాలంటే ఈ ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా శివరుద్రప్పప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

చిలమత్తూరు వైసీపీ సీనియర్ నాయకులు ముమ్మర ప్రచారం



చిలమత్తూరు, నవంబర్ 01, మనంన్యూస్ : చిలమత్తూరు మండలం కోడూరు, సోమఘట్ట పంచాయతీలలో వైయ్యస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థులు గా పోటీ చేస్తున్న పార్వతమ్మ, అలివేలమ్మ మరియు జడ్పీటీసీ అభ్యర్థి పురుషోత్తమరెడ్డి తరుపున చిలమత్తూరు మండల వైసీపీ సీనియర్ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.వైసీపీజడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాజన్న రాజ్యం కోసం నాంది పలకాలని అభ్యర్థించారు.వై .జగన్మోహనరెడ్డి, రాజారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కోడూరు. మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ నరసింహారెడ్డిసీనియర్‌నాయకులు ఆంజినరెడ్డి, చరణ్, రఫీక్, రమేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, బాబేనాయక్, లక్ష్మీరామ్ నాయక్, ఆదినారాయణ రెడ్డి, మీసాల క్రిష్టప్ప, నబిరసూల్, నాగ, నాగరాజు, లక్ష్మీపతి రెడ్డి, కోడూరు, సోమఘట్ట పంచాయతీ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలుపెద్దఎత్తున పాల్గొన్నారు.



వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురం, గుంతకల్లు స్టేషన్లలో హాల్టింగ్‌కు ఆమోదం

- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తికి సానుకూల స్పందన
- అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ రైల్వే ప్రయాణికులకు మరో సౌకర్యం
- ఈ నెల 3వ తేదీ నుండి అనంతపురం, గుంతకల్లు రైల్వే స్టేషన్లలో ప్రారంభం కానున్న హాల్ట్



అనంతపురం నవంబర్ 1 మనంన్యూస్ : అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రైల్వే సౌకర్యాలు కల్పించే దిశగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కృషికి సానుకూల ఫలితం లభించింది. బెంగళూరు–ముంబై మధ్య నడిచే వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురం, గుంతకల్లు రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించేందుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. ఈ నెల 3వ తేదీ నుండి అనంతపురం, గుంతకల్లు రైల్వే స్టేషన్లలో హాల్ట్ ప్రారంభం కానుంది.అనంతపురం ప్రాంతానికి మెరుగైన రైల్వే అనుసంధానం కల్పించాలనే లక్ష్యంతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గతంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్న ని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో దక్షిణ భారతదేశంలోనే 1వ వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ అయిన బెంగళూరు––ముంబై వందే ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురం, గుంతకల్లు స్టేషన్లలో హాల్టింగ్‌కు ఆమోదంలభించడం ఈప్రాంతప్రయాణికులకు ప్రయోజనకరంగా నిలవ నుంది.ముఖ్యంగాబెంగళూరు, ముంబై వంటి ప్రధాన నగరాలకు ప్రయాణించే వారికి మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. అనంతపురం ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, బెంగళూరు–విజయవాడ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రతిపాదనను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మరియు సహాయ మంత్రి వి. సోమన్న కి సమర్పించగా, వారు సానుకులంగా స్పందించారని, త్వరలో ఆమోదం వస్తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కి,కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్న కి, రైల్వే బోర్డు అధికారులకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

కరుట్లపల్లిలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఎన్నికల ప్రచారం



కూడేరు నవంబరు1 (మనం న్యూస్) : ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కరట్లపల్లి గ్రామం నందు ఆదివారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి, కె కృష్ణమూర్తి ఎంపీటీసీ అభ్యర్థి, అలాగే జడ్పిటిసి అభ్యర్థి తెలుగుదేశం బొగ్గుల మురళి, గెలుపు కోసం తిమ్మాపురం, కరుట్లపల్లి గ్రామాలలో అభ్యర్థులు గెలుపు కోసం బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన తెలుగుదేశం జడ్పిటిసి అభ్యర్థి బొగ్గుల మురళి సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని, అలాగే బిజెపి పార్టీ అభ్యర్థి కే కృష్ణమూర్తి కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని, ఓటరు దేవుళ్లను అభ్యర్థించారు, రాష్ట్ర ఎన్డీఏ కూటమి నాయకులుఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎస్ మాధవ్, సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో దూసుకుపోతుందని తెలియజేశారు. తెదేపా బీజేపీ జనసేననాయకులు కార్యకర్తలుకలిసికట్టుగా ఇంటింటా ప్రచారం చేసి బిజెపి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి చవలెనని మీ పవిత్రమైన ఓటు కమలం పువ్వుకు సైకిల్ గుర్తుకు ఎంపీటీసీకి, జడ్పిటిసికిఓటువేసి గెలిపించ వలసిందిగా ఓటర్లనుకోరారు.ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం,బిజెపిజనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు..



విద్యార్థినిపై దాడి అత్యంత హేయమైన చర్య



అనంతపురం, నవంబర్ 01, మనంన్యూస్ : అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని గోపిక లక్ష్మిపై ఓ దుండగుడు ప్రాణాంతకంగా దాడి చేసి గొంతు కోసిన ఘటన అత్యంత హేయమైనదని, విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి పాఠశాలకు వచ్చిన చిన్నారులపై ఇలాంటి దాడులు జరగడం చాలా బాధాకరమని, ఈ ఘటనతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఈ సంఘటనను రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించి, ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, నిందితుడిని వెంటనే అరెస్టు చేసి, వేగవంతమైన విచారణ జరిపి కఠినాతికఠినమైన శిక్ష విధించాలన్నారు. చట్టప్రకారం ఉరిశిక్షకు అర్హమైన నేరమైతే ఆ శిక్ష విధించాలని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పటిష్టమైన భద్రత కల్పించాలని, పాఠశాలల వద్ద అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నియంత్రించి, అవసరమైన చోట్ల సిసి కెమెరాలు, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థినుల రక్షణకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని,పాఠశాలలు విద్యాలయాలుగా ఉండాలని, భయాందోళనలకు నిలయాలు కాకూడదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ సంఘం డిమాండ్ చేసుకోమని తెలియజేశారు. విద్యార్థుల భద్రతే మన ప్రథమ ప్రాధాన్యత!అలాగే ఇలాంటి సంఘటనలకు హెడ్ మాస్టర్ ను, ఉపాధ్యాయులను బాధ్యత చేసి వారిని సస్పెండ్ చేయడం ఎస్టీయూ అనంతపురం జిల్లా శాఖ పక్షాన ఖండిస్తున్నామని తెలియజేశారు. హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, వారి, వారి బాధ్యతలలో నిమగ్నమై ఉంటారు. అలాగే ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఎన్నికల విధులలో వెళ్లడం జరిగినది. ఇలాంటి సంఘటనలకు ప్రధానోపాధ్యాయురాలిని, ఉపాధ్యాయున్ని బాధ్యులు గా చేయడం మంచి పరిణామం కాదు. ప్రభుత్వం పునరాలోచించి ఉపాధ్యాయుల పక్షాన నిలబడి సస్పెన్షన్ ఉత్తర్వులు విరమించాలని ఎస్టీయూ జిల్లా శాఖ పక్షాన కోరారు.

29వ వార్డులో టీడీపీదే పై చేయి...!

– భీమనేనికు అనుకూలంగా ఓటరు తీర్పు.. వన్‌సైడ్‌గా మారిన పోరు....



ధర్మవరం నవంబర్ 1 మనంన్యూస్ : ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భీమనేని ప్రసాద్ నాయుడుకు ప్రజల మద్దతు భారీగా లభించినట్లు వార్డులో జోరుగా చర్చ సాగుతోంది. ఆదివారం జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఎన్నికల పోరు ఏకపక్షంగా మారినట్లు రాజకీయ వర్గాల్లో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 29వ వార్డులో మొత్తం 2,242 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,550 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌లో పాల్గొన్న వారిలో అధిక శాతం మంది టీడీపీ అభ్యర్థి భీమనేని ప్రసాద్ నాయుడుకు చెందిన సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఉంటారనిస్థానికంగాఅంచనాలు వినిపిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ, అధికారంలో ఉన్న సమయం లోనూ ప్రజలకు అందుబాటులోఉంటూసేవాకార్యక్రమాలు నిర్వహించడం భీమనేని ప్రసాద్ నాయుడుకు కలిసివచ్చినట్లు తెలుస్తోంది. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వార్డు అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం ఆయనకు ప్రజాదరణ పెరగడానికి కారణమైందని స్థానికులు చర్చించుకుంటున్నారు.మొత్తంగా ఆదివారం జరిగిన పోలింగ్ సరళి 29వ వార్డులో టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా కనిపించడంతో భీమనేని ప్రసాద్ నాయుడు విజయం ఖాయమనే ధీమా టీడీపీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. అయితే తుది ఫలితం ఓట్ల లెక్కింపు అనంతరమే వెల్లడి కానుంది.



పోతుకుంటలో కూటమి అభ్యర్థుల విస్తృత ప్రచారం

జీసీ కాలనీలో మార్మోగిన కూటమి నినాదాలు.. పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత, మహిళలు



ధర్మవరం నవంబర్ 1, మనంన్యూస్ : ధర్మవరం మండల పరిధిలోని పోతుకుంట బృందావనం బీసీ కాలనీలో కూటమి అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ఎంపీటీసీ కూటమి బీజేపీ అభ్యర్థి అంగజాల రాజు, జెడ్పీటీసీ కూటమి టీడీపీ అభ్యర్థి స్వాతి తరఫున ఆమె భర్త భీమనేని విజయ్ సారథి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమానికి యువత, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారంలో పాల్గొని కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. కాలనీలోని ప్రధాన వీధుల్లో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు.కూటమినాయకులు, కార్యకర్తల ఉత్సాహంతో ప్రచార ప్రాంతంలో సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మన్న, వెంకటలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ, సింగిల్ విండో అధ్యక్షుడు మేకల రామాంజనేయులు, ఏలుకుంట్ల వెంకటరమణ, రవి, భీమనేని శివయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం..





- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- గ్రామాల అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం : ఏడీసీసీ చైర్మన్ కేశవరెడ్డి
- ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా : జడ్పీ చైర్మన్ అభ్యర్థి గంజే నాగరాజు
- కోటంక, మర్తాడులో కూటమి అభ్యర్థుల విస్తృత ఎన్నికల ప్రచారం

గార్లదిన్నె నవంబర్ 1 మనంన్యూస్ : రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి చంద్రన్న నాయకత్వం తోడ్పడుతుందని ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అన్నారు. తనకు ఒక్క అవకాశం కల్పిస్తే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి చేసి చూపిస్తానని జడ్పీ చైర్మన్ అభ్యర్థి గంజే నాగరాజు ప్రజలను కోరారు.గార్లదిన్నె మండల పరిధిలోని కోటంక, మర్తాడు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కూటమి పార్టీ అభ్యర్థుల తరఫున విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ఏడీసీసీబ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి హాజరయ్యారు. జడ్పీ చైర్మన్ అభ్యర్థి గంజే నాగరాజుతో కలిసి గ్రామాల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.



అనంతరం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకుకూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకుఇచ్చినహామీలనునెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలఅభివృద్ధి,రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేయవచ్చని పేర్కొంటూ కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు కోరారు.ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చంద్రన్న నాయకత్వంతోనే సాధ్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి చెందుతుందన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, గ్రామాల అభివృద్ధి కోసం నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.జడ్పీ చైర్మన్ అభ్యర్థి గంజే నాగరాజు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. పదవి కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లో ముందుకు సాగుతున్నానని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రజలకుఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ



అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తనకు మద్దతు తెలిపి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.కోటంక, మర్తాడు గ్రామాల్లో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కూటమి అభ్యర్థుల తరఫున మద్దతు కోరారు.ఈ సందర్భంగా బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ గామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతఇవ్వాలనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్‌పాండు,బ్యాళ్ల నాగేంద్ర, గోరుకాటి వెంకటేష్ నారాయణస్వామి, శేఖర ,, సీనా , చల్ల నాగరాజు,సుబ్బయ్యమాదమంచిశ్రీధర్ , ఎంపీటీసీ అభ్యర్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని ప్రచారం నిర్వహిస్తున్న పురుషోత్తమరెడ్డి



చిలమత్తూరు, నవంబర్ 01, మనంన్యూస్ : చిలమత్తూరు జడ్పీటీసీ వైసీపీ అభ్యర్థి వి. పురుషోత్తమరెడ్డి ఆదివారం అలుపెరగకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు విశ్రాంతి లేకుండా మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం సోమగట్టలో వైసీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీపతి రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని వైసీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం టేకులోడు పంచాయతీలో జరిగిన ప్రచారంలో పాల్గొని తనను ఆశీర్వదించాలని కోరారు. మధ్యాహ్నం మండల కేంద్రంలో కన్వీనర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్నారు. రాత్రి కోడూరు పంచాయతీలో వైసీపీ, సిపిఎం నాయకులు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయా ప్రాదేశిక నియోజకవర్గాల ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.





మడకశిర కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప ఎంపీటీసీ అభ్యర్థుల విజయం కోసం భారీగా ప్రచారం

- ఉగ్రేపల్లిలో వైసీపీకి షాక్ టిడిపిలో చేరిక



మడకశిర, నవంబర్ 01,మనంన్యూస్: మడకశిర మండలం కూటమి తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా కూటమి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్స్, అభిమానులు భారీ ఎత్తున ఎన్నికల ప్రచారం చేపట్టారు. దీనిలో భాగంగానే మడకశిర మండలంలోని మెళవాయి, కదిరేపల్లి పంచాయతీల గ్రామాల్లో ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారంను ముమ్మరం చేసారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి చంద్రప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిల ప్రత్యేక కృషితో మడకశిర ప్రాంతం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతున్న విషయం తెల్సిందే నన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకు తమ అమూల్యమైనా ఓటువేసివియించి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా గుండుమల చంద్రప్ప ప్రజలను అభ్యర్థించారు. చంద్రప్ప విజ యంకోసం







ఉగ్రేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కుటుంబాలు జడ్పీటీసీ అభ్యర్థి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరికి గుండుమల చంద్రప్ప పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో టిడిపి, జనసేన,బీజేపీకూటమినాయకులు,బిసిసెల్ కార్యదర్శిశ్రీనివాస్, కార్యకర్తలు, అభిమానులు, యూత్స్, మహిళలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

తండ్రి విజయం కోసం తనయుడు ఎన్నికల ప్రచారం

జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించండి



అమరాపురం, నవంబర్ 01, మనంన్యూస్: ఇదే నెల 5న గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా అమరాపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీచేస్తున్న హలుకూరు కాంతరాజు విజయం కోసం తనయుడు ఆకాష్ గౌడ సైనికుడిల పాటుపడుతుండడం విశేషం.తన తండ్రి కాంతరాజు జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున అతని గెలుపు కోసం తనయుడు ఉదయం నుంచి రాత్రి వరకు ఇంటింటా ప్రచారం చేస్తూ జడ్పీటీసీ అభ్యర్థి, ఎంపీటీసీ బ్యార్థుల సైకిల్ గుర్తుకు తమ విలువైన ఓటును వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆకాష్ గౌడ ప్రజలను అభ్యర్థించాడు. ఆదివారం మండల కేంద్రమైన కొత్త ఎస్సీ కాలనీ, పోలీసు స్టేషన్ వీధి, కొత్త మసీద్ వీధి తదితర ప్రాంతాలలో ఎంపీటీసీ అభ్యర్థులు, వైసీపీ నాయకులు, అభిమానులు, యూత్స్, మహిళలతో కలసి విస్తృతశేగా ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల యూత్స్ అధ్యక్షుడు మల్లికార్జున, వైసీపీ నాయకులు సిద్దేశ్వర, అభి,ఆమ్మద్, మాజీ డీలర్ దివాకర్, తదితరులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 01 మనంన్యూస్ : అనంతపురం పాతవూరులోని కస్తూరిబానగరపాలకబాలికోన్నతపాఠశాల పోలింగ్‌కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పి. జగదీష్ పరిశీలించారు. 15వ వార్డులోని నగరపాలక సంస్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పోలింగ్ కేంద్రాన్ని కూడా తనిఖీ చేసిన ఎస్పీ అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసుబందోబస్తునుక్షేత్రస్థాయిలోపరిశీలించారు.ఓటర్లు క్రమపద్ధతి లో ఓటు హక్కు వినియోగించుకునేలా క్యూలైన్లనిర్వహణనుపరిశీలించిన ఎస్పీ పరిశీలించారు.క్యూ లైన్లలోఎలాంటిఇబ్బందులు తలెత్తకుండా తగినచర్యలు తీసుకోవాలని సిబ్బందికిసూచనలు ఇచ్చారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పార దర్శకంగాజరిగేలాపటిష్టచర్యలుచేపట్టాలనిపోలీసు అధికారులకు ఆదేశించారు.





మండలంలో దూసుకుపోతున్న టీడీపీ ఎన్నికల ప్రచారం

- ఇంటిఇంటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

తనకల్లు, నవంబర్01మనంన్యూస్:-మండలంలోని తనకళ్ళు మేజర్ పంచాయతీలోని ఎంపీటీసీ -3 టీడీపీ అభ్యర్థి షేక్ గౌసియాను మరియు మండల టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి భూక్యా హరి నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా తనకల్లు-1టీడీపీ అభ్యర్థి డి. చంద్రను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గోలారుపల్లి, గనాధివారిపల్లి,దుగునేపల్లి,వెంకటేష్ పురం, కనసానివారిపల్లిలో ప్రతి ఇంటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.జడ్పీటీసీ అభ్యర్థి హరి నాయక్ మాట్లాడుతూ:-ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పాటించి ప్రతి గుమ్మానికి సంక్షేమ పాలన అందిస్తున్న తెలుగుదేశం పార్టీకి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో గెలిపించాలని, అదేవిధంగా డబుల్ ఇంజన్ సర్కార్ వలన మన గ్రామ అభివృద్ధితో పాటు మన జీవనశైలిని పెంపొందించుకోవచ్చునని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం సీనియర్ నేతలు బీగం శంకర్ నాయుడు, మాజీ మార్కెట్ యర్డు చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాబాషా,పక్కిర్ సాబ్, గంగాధర్,బొడన్న,చంద్రప్ప,యువ నాయకులు తోటకిషోర్, ప్రసాద్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న వైసీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం

- వైసీపీ అభ్యర్థులను గెలిపించండి-కన్వీనర్ మబ్బు అశోక్ రెడ్డి



తనకళ్ళు, నవంబర్01 మనంన్యూస్: స్థానిక ఎన్నికలలో భాగంగా తనకల్లు మండల వైఎస్ఆర్సిపి జెడ్పిటిసి అభ్యర్థి కొర్ర రమేష్ నాయక్, కోటపల్లి ఎంపిటిసి కొర్ర రమణ నాయక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముండ్లవారిపల్లి, దండువారిపల్లి, సి జి ప్రాజెక్ట్ ,సుబ్బరాయనపల్లి, పి ఆర్ తండా, భీమ్లా నాయక్ తండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా బాలసముద్రం పంచాయతీ వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి గౌనురి సుజాతను గెలిపించాలని కొక్కంటి క్రాస్, బాలసముద్రం పంచాయతీలో ఇంటికి తిరిగి ఓటర్లను వైసీపీ గుర్తు ఫ్యాన్ ను ఓటు వేయాలని అభ్యర్థించారు.అదేవిధంగా తనకళ్ళు 3అభ్యర్థి, డి. హరి వైసీపీ ఎంపీటీసీ మద్దతుగా ఛిన్నకడపల పల్లి,దేగాలని పల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తనకల్లు మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి, ప్రకాష్,మరియు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

తరిమెలలో ఫ్యాన్ సునామీ

- జగనన్నకు జై కొట్టిన జనం.. వైసీపీ ప్రచారానికి విశేష స్పందన..... కంచి రెడ్డి భాస్కర్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి

- ఇద్దరు అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం

శింగనమల, నవంబర్ 1 మనం న్యూస్ : శింగనమల మండల పరిధిలోని తరిమెల గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కంచిరెడ్డి భాస్కర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఫ్యాన్ గుర్తు నినాదాలు మార్మోగాయి. తరిమెల ఎంపీటీసీ అభ్యర్థి సోమశేఖర్ పాటు పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.జగనన్న పాలనలో అందిన సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగించాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఇద్దరు అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు.ప్రచార సమయంలో గ్రామాల్లో కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. పలుచోట్ల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వైసీపీ అభ్యర్థులకు తమ మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఫ్యాన్ గుర్తుకే మన ఓటు.. జగనన్న బాటలోనే మన పయనం!



ఒకటవ ఎంపీటీసీ అభ్యర్థి కక్కల రఘునాథ్ రెడ్డికి మద్దతుగా పట్టణంలో ప్రచార హోరు

- సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు విజ్ఞప్తి



గోరంట్ల నవంబర్ 1 మనం న్యూస్ : గోరంట్ల పట్టణంలో ఒకటవ ఎంపీటీసీ స్థానానికి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కక్కల రఘునాథ్ రెడ్డికి మద్దతుగా టిడిపి నాయకులు భారీ స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఎన్నికలతో చాలా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఒకటవ ఎంపీటీసీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకుని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సైకిల్ గుర్తును ఓటర్లకు పరిచయం చేస్తూ, ఒకటవ ఎంపీటీసీ అభ్యర్థి కక్కల రఘునాథ్ రెడ్డికి మద్దతుగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఎదురైన సమస్యలను ప్రస్తావిస్తూ విమర్శలు చేయడంతో పాటు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి స్థానికులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎన్నికల్లో అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుత మరియు మాజీ వార్డు మెంబర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంతో ఒకటవ ఎంపీటీసీ ఎన్నికల వాతావరణం మరింత సందడిగా మారింది.

హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

- ఇచ్చిన హామీలపై నిలదీస్తూ.. ప్రజా సమస్యలే అజెండాగా వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం

- శారదాబాయి, ఆరిఫా అభ్యర్థిత్వాలకు మద్దతుగా ఏడు గ్రామాల్లో విస్తృత ప్రచారం



గోరంట్ల, నవంబర్ 1 మనం న్యూస్: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాలనకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ అభివృద్ధి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పును ఓటు ద్వారా తెలియజేయాలని పిలుపునిచ్చారు. గోరంట్ల మండలంలోని పుట్టగుండ్లపల్లి, గడ్డం తాండ పంచాయతీల పరిధిలో ఎంపీటీసీ అభ్యర్థిని శారదాబాయికి మద్దతుగా వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పుట్టగుండ్లపల్లి, కొత్తపల్లి, గుంతపల్లి, బూచేపల్లి, కొమ్మలతాండ, గడ్డం తాండ, కల్లి తాండ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు తీరుపై ప్రజలకు వివరించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకుంటూ తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు తమ పార్టీకి ప్రజల్లో ఆదరణ తీసుకువచ్చాయని, అవే తమ విజయానికి దోహదపడతాయని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తుంచుకున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ ఎన్నికల్లో పుట్టగుండ్లపల్లి, గడ్డం తాండ పంచాయతీల ఎంపీటీసీ అభ్యర్థిని శారదాబాయి, జడ్పీటీసీ అభ్యర్థిని ఆరిఫాలకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శారదాబాయిని, ఆరిఫాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎస్సార్సీ చైర్మన్ రాజగోపాల్ మహీధర్



కళ్యాణదుర్గం 01 నవంబర్ మనం న్యూస్: మున్సిపా ఓటులిటీ ఎన్నికల్లో భాగంగా నేడు వడ్డేకాలనిలోని 18/1 వ బూత్ నందు తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్ మహీధర్ రెడ్డి.

ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం: ఎంపీటీసీ అభ్యర్థి అరుణా రెడ్డి

కణేకల్, నవంబరు 1 మనం న్యూస్: కూటమి బీజేపీ బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థి అరుణా రెడ్డి బ్రహ్మసముద్రం, 43 ఉడేగోళం గ్రామాల ప్రజలను కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, తనకు ఒక్క అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అరుణా రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలకు అండగా నిలవాలన్న సంకల్పంతో ఎన్నికల బరిలో నిలిచానని తెలిపారు. ప్రజలు తనపై నమ్మకంతో ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేతల్లో చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ముందుకు వచ్చానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం, ఆదరణతో తనను గెలిపించాలని బ్రహ్మసముద్రం, 43 ఉడేగోళం గ్రామాల ఓటర్లను అరుణా రెడ్డి అభ్యర్థించారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు మారుతి ప్రసాద్,రామప్ప, గిరి గౌడ్, మల్లయ్య చౌదరి, నాగరాజు,రఘు, ఖాజాపీరా,హనుమంతరాయుడు, పోతప్ప,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



3వ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్న వసుంధర దేవి

హిందూపురం, నవంబర్ 1: మనం న్యూస్: హిందూపురం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో ఏర్పాటు చేసిన 3వ వార్డు పోలింగ్ కేంద్రానికి ఆమె చేరుకొని ఓటు వేశారు.బాలకృష్ణతో కలిసి వసుంధర దేవి పోలింగ్ కేంద్రానికి చేరుకోవడంతో అక్కడి ప్రజలు, అభిమానులు ఆసక్తిగా గమనించారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల నిబంధనలను పాటిస్తూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్న వేళ బాలకృష్ణ దంపతులు ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలనే సందేశాన్ని ఈ సందర్భంగా వారు చాటిచెప్పారు. హిందూపురం పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉదయం



నుంచే ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో ఏర్పాటు చేసిన 3వ వార్డు పోలింగ్ కేంద్రానికి ఆమె చేరుకుని ఓటు వేశారు. బాలకృష్ణతో కలిసి వసుంధర దేవి పోలింగ్ కేంద్రానికి చేరుకోవడంతో అక్కడి ప్రజలు, అభిమానులు ఆసక్తిగా గమనించారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల నిబంధనలను పాటిస్తూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మదిరేపల్లిలో జోరుగా ఎన్నికల ప్రచారం

శింగనమల నవంబర్ 1 మనం న్యూస్ : సింగనమల మండల పరిధిలోని మదిరేపల్లి గ్రామంలో ఆకులేడు ఎంపీటీసీ పరిధి కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి నల్లని శ్రీదేవి, ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు మదిరేపల్లి గ్రామంలోని ప్రతి ఇంటినిసందర్శిస్తూప్రచారంకొనసాగించారు.ఈ సందర్భంగా అ భ్యర్థి నల్లని శ్రీదేవి, మదిరేపల్లి గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రజ లను ఆప్యాయంగా పలకరిస్తూ వారిసమస్యలను అడిగితెలుసు కున్నా రు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజ లకు వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి



ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ఎంపీటీసీ అభ్యర్థి అయిన నల్లని శ్రీదేవి ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమ స్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచా ర కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోహన్ నాయుడు మల్లికార్జున నాయుడు రహమతుల్లా, నాగభూషణ, లక్ష్మీనా రాయణ, మల్లికార్జున, ఓబులయ్య, వెంకటనారాయణ, పోతలయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవిందవాడలో ఎంపీపీ అభ్యర్థి సోమనాథ్ గౌడ్ విస్తృత ప్రచారం

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం.. అభివృద్ధికి ప్రజలు అండగా నిలవాలి


బొమ్మనహాల్, నవంబరు 1 మనం న్యూస్: మండల పరిధిలోని గోవిందవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు,కూటమి, టీడీపీ పార్టీ బలపరిచిన ఆ గ్రామ ఎంపీటీసీ,ఎంపీపీ అభ్యర్థి సోమనాథ్ గౌడ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సోమనాథ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



వేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గోవిందవాడ గ్రామ ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, స్పందన చూస్తుంటే కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు అభివృద్ధిని ఆకాంక్షిస్తూ కూటమి వైపు నిలుస్తున్నారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం సేవలందిస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును కూటమి అభ్యర్థులకు వేసి విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

మిస్టరీగా బండారు ఓబులమ్మ మరణం





- కూడేరు సిఐ రాజు ఆదేశాల మేరకు పలు కోణాల్లో విచారణ చేస్తున్న ఏఎస్ఐ సంజీవులు కానిస్టేబుల్ సిబ్బంది
- డాగ్ స్క్వాడ్ మరియు ఫోరెన్సిక్ క్లూస్ టీం ప్రాథమిక వివరాలు సేకరణ

కూడేరు నవంబర్ 1 (మనం న్యూస్) : మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న బండారు ఓబులమ్మ 95 సంవత్సరాలు ఈరోజు అర్ధాంతరంగా హత్య గురైంది పూర్తి వివరాల్లోకి వెళితే ఈరోజు ఉదయం మనవడు కోడలితో సన్నిహితంగా ఉంటూ సంతోషంగా ఉంటూ కోడలు తన పనికి తాను వెళ్లి కొడుకుల సైతం వారి సొంత పనుల నిమిత్తం వేరే గ్రామం వెళ్లారు పనులు ముగించుకొని మధ్యాహ్నం సమయం 12 గంటల సమయంలో ఇంటిలోకి వచ్చి చూడగా బెడ్రూంలో రక్తపు మడుగులో బండారు ఓబులమ్మ మంచం మీద పడి ఉండడం చూసి ఉపేంద్ర షాక్కుగురయ్యాడు అవ్వ అంటూ గట్టిగా కేకలు వేస్తూ రక్తపు మడుగులో ఉన్న అవ్వను పరిశీలించగా బండారు ఓబులమ్మ యొక్క తల కుడిచెవి పైన భాగంలో తల వద్ద గట్టిగా స్థితితో కొట్టి మంచం పక్కనే రక్తపుమడుగులో సుత్తి ఉండడం గమనించాడు విషయం బయట స్థానికులకు తెలియజేసి పోలీసులకు సమాచారం అందించాడు కూడేరు సీఐ రాజు ఆదేశాల మేరకు ఏఎస్ఐ సంజీవులు కానిస్టేబుల్ సిబ్బంది కలగళ్ల గ్రామం చేరుకుని ఫోరెన్సిక్ టీం మరియు డాగ్ స్క్వాడ్ టీంను రప్పించి ప్రాథమిక ఆధారాలు వేలిముద్రలు క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు సేకరించారు పూర్తి వివరాలు రావడానికి రెండు రోజుల సమయం పడుతుందని పోస్ట్మార్టం అనంతరం బండారు ఓబులమ్మ మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ సందర్భంగా కూడేరు సిఐ రాజు త్వరలోనే నిందితులను పట్టుకొని శిక్షిస్తా మని ఇందులో ఎవరి పాత్ర ఉన్న ఉపేక్షించేది లేదని సిఐరాజు విలేకరులకు సమాధానం ఇచ్చారు

మండలంలో హోరెత్తిన వైఎస్ఆర్సీపి ఇంటింటా ప్రచారం

నార్పల నవంబర్ 1మనం న్యూస్: మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో వైఎస్సార్సీపీ జడ్పీటీసీ అభ్యర్థి బూసుపల్లి శివానందరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ గత



వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే నార్పల లోని ఎంపీటీసీ 1 అభ్యర్థి చిలమకూరి నారాయణమ్మకు మద్దతుగా వైసీపీ యువ నాయకుడు నార్పల సాకేత్ రెడ్డి చైతన్య కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించి తమ ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎంపీటీసీ 2 అభ్యర్థి బాలనాగి రామాంజినమ్మ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ తమకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గార్భయ్ కొట్టాల,,3 ఎంపీటీసీ చైతన్య కాలనీ లో,1 ఎంపీటీసీ, ప్రచారం

మండల జడ్పీటీసీ అభ్యర్థి,,బి. శివనందరెడ్డి వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి,3 స్వాతి లతా రెడ్డి స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజున గార్భాయ్ కొట్టాల, సుల్తాన్ పేట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు, చైతన్య కాలనీలో .1 ఎంపీటీసీ చిలమకూరి నారాయణమ్మ, సాకేత్ రెడ్డి, ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలిసి, జగనన్న హయాంలో జరిగిన సంక్షేమాన్ని గుర్తుచేస్తూ తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మన అభ్యర్థులని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.





అలాగే గ్రామ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

లింగదహాల్‌లో టీడీపీ అభ్యర్థి తిప్పేస్వామి ఇంటింటి ప్రచారం

బొమ్మనహాల్ మనం న్యూస్):



బొమ్మనహాల్ మండలం లింగదహాల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీ. తిప్పేస్వామి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓటర్లను కలిసి, రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా ఓటర్లను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో చలపతి శ్రీనివాసులు దివాకర్ గోవింద దేవేంద్ర నారాయణ హనుమంతు గోపాల్ గిద్దప్ప అంజి శ్రీకాంత్ నరీగప్ప సురేంద్ర జయ రాములు ధర్మ రుద్రన్న వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపాను ఆశీర్వదించండి సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం

గుడిబండ నవంబర్ 1 మనంన్యూస్ :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. రాష్ట్ర విద్యాశాఖ ఐటీ శాఖ ల మంత్రి నారా లోకేష్ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి నీగతంలో ఎన్నడు లేని విధంగా శర వేగంగా చేయడం జరిగిందని. ఈ అభివృద్ధి అన్ని రంగాల్లోనూ మరింత శరవేగంగా జరగాలంటే తెలుగుదేశం. జనసేన. బిజెపి కూటమి అభ్యర్థు లను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని శ్రీ సత్య సాయి జిల్లా తెలు గుదేశంపార్టీ అధ్యక్షులు. మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్ రాజు. మాజీ శాసన మండలి సభ్యులు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లుపేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని శంకర గల్లు .రాళ్లపల్లి .జంబులబండ .కరికెర. కుమ్మర నాగేపల్లి. గుడిబండ. తదితర గ్రామపం చాయతీ కేంద్రాల్లో ఆదివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ గతంలో వైఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోనివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు కేవలంరాజకీయ లబ్ధికోసంసాధ్యం కానీ హామీ లనుప్రజలకు ఇచ్చిఐదేళ్లలోలక్షలాదిమంది నిరు పేద ప్రజలనుమోసంచేసిందని. మళ్లీ ఇప్పుడు స్థానిక సంస్థలఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెబు తూ ప్రజలను మరొక్కసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని వారు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఐటీ శాఖ .విద్యాశాఖమంత్రి నారాలోకేష్ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి అన్ని వర్గాల ప్రజలకు అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పథకాలు అందించడం జరిగిందని. భవిష్యత్తులో ఈ కార్యక్రమాలు .అభివృద్ధి పథకాలు కొనసా గాలంటే కూటమి ప్రభుత్వం బలపరిచినఅభ్యర్థుల కు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తద్వారా భవిష్యత్తులో మరింత అభివృద్ధిని చేసేందుకు కూటమి ప్రభుత్వానికి అవకాశం కల్పించాలని వారు ఈ సందర్భంగా కోరారు.



ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేశాం..

- ఆ ధైర్యంతోనే ప్రజలను ఓట్లు అడుగుతున్నాం - చౌళూరు మధుమతిరెడ్డి



హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 01. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి విమర్శించారు. ప్రజలకు మంచి చేసి, ప్రజల నమ్మకాన్ని పొందిన తర్వాతే ఓట్లు అడగాలని ఆమె ప్రభుత్వానికి హితవు పలికారు. రిగ్గింగ్, అక్రమాలకు పాల్పడి గెలుపొందడం నిజమైన విజయమవుతుందా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేశామని, ఆ ధైర్యంతోనే ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నామని ఆమె తెలిపారు. ప్రజలకు మంచి చేసి ఉంటే ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించి గెలిపిస్తారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని చౌళూరు మధుమతిరెడ్డి మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి అంటే టిడిపి టిడిపి అంటే అభివృద్ధి

ప్రచార ముందంజలో ఎంపీటీసీ అభ్యర్థి సింధుశ్రీ అనిల్ చౌదరి





కళ్యాణదుర్గం 01 నవంబర్ మనం న్యూస్ : జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఈస్ట్ కోడి పల్లి పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థి సింధుశ్రీ అనిల్ చౌదరి గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతు కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, ఎమ్మెల్యే సురేంద్ర బాబు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, అందరితో కలిసిమెలిసి సాగుతున్న సింధు శ్రీ అనిల్ చౌదరి ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అమిలినేని దంపతులు






కళ్యాణదుర్గం నవంబర్ 01 మనం న్యూస్ : మున్సిపాలిటీ ఎన్నికల లో భాగంగా ఆదివారం స్త్రీ శక్తి భవనంలో 31/1 బూత్ నందు తన ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సతీమణి రమాదేవి వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజలు ఉదయం నుండి స్వచ్ఛందంగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం బారులు తీరారు. అభివృద్ధి వైపు ప్రజల చూపు ఉందని ఆయన తెలిపారు.

వెంకటాపురంలో వైఎస్సార్సీపీలోకి భారీగా చేరికలు



హిందూపురం రూరల్ (మనం న్యూస్) నవంబర్ 01: హిందూపురం మండలం చౌళూరు పంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి చౌళూరు మధుమతిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్సీపీ విధానాలు, ప్రజలకు అందించిన సేవల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.పార్టీలో చేరిన వారిలో మనోజ్, సీనా, గని, మధు, దర్శనం, అమర్‌నాథ్, ఉమేష్, నాగేష్, బాలు, మారుతి, మోహన్, చరణ్, నాగరాజు, మల్లి, వెంకటేష్, మను తదితరులు ఉన్నారు.

బొందలవాడ ఎంపిటిసి ఏకగ్రీవం



నార్పలనవంబర్01మనం న్యూస్ : మా గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందంటున్న బొందలవాడ గ్రామస్తులు నార్పల మండలం బొందలవాడ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీగా ఆలం వెంకట నరసానాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గ్రామంలో ముగ్గురు అభ్యర్థులు ఎంపీటీసీగా నామినేషన్ వేయడంతో ఇద్దరి అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురవడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎంతైనా కృషి చేస్తానన్నారుఎంపీటీసీగా ఏకగ్రీవం కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

పురంలో ప్రశాంతంగాముగిసిన పుర పోలింగ్

హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 01: రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం మునిసిపల్ ఎన్నికలు జరిగిన నేపథ్యంలో హిందూపురం మున్సిపాలిటీలో 52 వార్డుల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రతా చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక బలగాలు ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.సాయంత్రం పోలింగ్ 5 గంటలకు ముగిసే సమయానికి మొత్తం 52 వార్డులలో మొత్తం ఓటర్లు 1,31,427 వుండగా అందులో 89382 ఓట్లు పోలైనాయి.పోలింగ్ 68.02 శాతంగా నమోదయిందయిందని స్థానిక మునిసిపల్ కమీషనర్/ ప్రత్యేక ఎన్నికల అధికారి వి.మల్లికార్జున వెల్లడించారు. కాగా స్థానిక ఎమ్మెల్యే





నందమూరి బాలకృష్ణ వసుందరదేవి దంపతులు పట్టణంలోని చౌడేశ్వరి కాలనిలో తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకొన్నారు. మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి మంజునాథ్, టీడీపీ నాయకులు జెవి అనిల్ కుమార్,ఏసీ నాగరాజు మంచాల రూపామారుతి, పామ్ శెట్టి శేఖర్, ఈడిగ రామకృష్ణప్ప,అదే విధంగా బీజేపీ నాయకులు ఆదర్శకుమార్, పార్థసారథి, వైకాపా నేతలు దీపికావేణూరెడ్డి, మునిసిపల్ చైర్మన్ వైకాపా అభ్యర్థి షాజియా, నాగమణి, ఎస్.ఏ.శివకుమార్, మద్దన జయరాములు,కొరమట్ల మహాలక్ష్మీనాగేంద్ర, అపర్ణ చంద్రశేఖర్, బీఎస్పీ నాయకులు శ్రీరాములు, జనసేన పార్టీ నాయకులు ఉమేష్,ఉదయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అమానుల్లా, వివిధ పార్టీల నాయకులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొన్నారు.

ఓటరు ఇంటి ముంగిటకు గత పాలన లెక్కలు..

- అభివృద్ధి బాటకు మద్దతు కోరుతూ ప్రచార జోరు!
- -వైసీపీ పాలన వైఫల్యాలపై టీడీపీ నేతల విమర్శనాస్త్రాలు..
- జడ్పీటీసీకి గాజు గ్లాస్.. ఎంపీటీసీకి సైకిల్ గుర్తుపై ఓటేయాలని ఇంటింటి విజ్ఞప్తి!



గోరంట్ల నవంబర్ 1 మనం న్యూస్ : గోరంట్ల మండల పరిషత్ పరిధిలోని 6వ ఎంపీటీసీ స్థానం ఎన్నికల ప్రచా రం సింగిరెడ్డిపల్లి గ్రామంలో జోరందు కుంది. టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో చోటుచేసుకున్న పరిణామాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్ల పాలనలో రాజకీయ కక్షసాధింపు, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం, అభివృద్ధి పనుల్లో జాప్యం చోటుచేసుకున్నాయని వారు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వంటి కనీస మౌలిక సదుపాయాలు సైతం ప్రజలకు పూర్తిస్థాయిలో అందలేదని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రహదారుల నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమ పథకాల అమలుకు చర్యలు చేపడుతోందని టీడీపీ నాయకులు వివరించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గత పాలనకు, ప్రస్తుత పాలనలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు.ఈ సందర్భంగా గోరంట్ల మండల జడ్పీటీసీ అభ్యర్థి దాసరి సునేత్రకు గాజు గ్లాస్ గుర్తుపై, గోరంట్ల పంచాయతీ 6వ ఎంపీటీసీ అభ్యర్థి నందిని యాదవ్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఓటరును అభ్యర్థించారు. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతినిధులను ఎన్నుకోవాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవంబర్ 5న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో సింగిరెడ్డిపల్లిలో ఎన్నికల సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఏఎన్ఎన్ ప్రచారం

నార్పల నవంబర్ 1మనం న్యూస్ :మండల కేంద్ర పరిధిలోని చాములూరు, కేసేపల్లి మరియు హెచ్.శోధనపల్లి గ్రామాల్లో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ద్విసభ్య కమిటీ సభ్యులు, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు (ఏఎన్ఎన్) ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా జెడ్పీటీసీ అభ్యర్థి ఆకుల అరుణ, ఆకుల ఆంజనేయులు చాములూరు ఎంపీటీసీ అభ్యర్థి ఆలం శిరీష, కేసేపల్లి ఎంపీటీసీ అభ్యర్థి వెన్నపూస కేశవరెడ్డి, హెచ్ శోధన పల్లి ఎంపీటీసీ అభ్యర్థి కేఎం కృష్ణ వేణికి అలాగే మిగిలిన ఎంపీటీసీ అభ్యర్థులకు అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూనే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా...

- ధీమా వ్యక్తం చేసిన స్వతంత్ర అభ్యర్థి మహేంద్ర

- కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం.. మహేంద్రకు మద్దతుగా విజ్ఞప్తి



బొమ్మనహాల్, నవంబరు 1, మనం న్యూస్: మండల స్వతంత్ర జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి మహేంద్ర (బీరువా గుర్తు) తన కుటుంబ సభ్యులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండల పరిధిలోని గోవిందవాడ, కళ్ళుహొల గ్రామాల్లో కుటుంబ సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నేరుగా ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, తమ కుటుంబ పెద్ద అయిన జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి మహేంద్రకు బెరువా గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మహేంద్రను గెలిపిస్తే బొమ్మనహాల్ మండలంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తమకు ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏమిటో ఆచరణలో చూపిస్తామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కళ్ళుహొల గ్రామంలోని దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా దర్గాలో దర్శనం చేసుకుని గ్రామ ప్రజలతో మమేకమయ్యారు. కుటుంబ సభ్యులంతా కలిసి నిర్వహించిన ఈ ప్రచారానికి గ్రామ ప్రజల నుంచి స్పందన లభించింది.

గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ ప్రచారం -- ప్రజా మద్దతు




ఓబుల దేవర చెరువు నవంబర్ 1 మనం న్యూస్+ మండల జడ్పీటీసీ అభ్యర్థి సిరియాల ప్రసాదు, అల్లాపల్లి ఎంపీటీసీ (వీూజ) అభ్యర్థి ఎమ్. ఉమాదేవి పంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామంలోనూ, వీధి వీధినా తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. లి పథకాల వివరింపు: కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను, స్థానిక అభివృద్ధి ప్రణాళికలను అభ్యర్థులు ఓటర్లకు వివరిస్తూ, సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. లి సమస్యల గుర్తింపు: గ్రామీణ ప్రాంతాల్లోని మౌలిక వసతులు, తాగునీరు, వీధి దీపాలు మరియు రోడ్ల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, తాము గెలిచిన వెంటనే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు.

కార్యకర్తల్లో నూతనోత్సాహం: భారీ ర్యాలీలు: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభ్యర్థులకు ఘనస్వాగతం పలుకుతున్నారు. మహిళలు హారతులు పట్టి అభ్యర్థులను ఆశీర్వదిస్తున్నారు. గెలుపుపై ధీమా: స్థానికంగా పార్టీ పట్ల ఉన్న సానుకూల పవనాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు తమను భారీ మెజారిటీతో గెలిపిస్తాయని జడ్పీటీసీ అభ్యర్థి సిరియాల ప్రసాదు, ఎంపీటీసీ అభ్యర్థి ఎమ్. ఉమాదేవి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా రాయదుర్గం మున్సిపల్ ఎన్నికలు

– 75.71 శాతం ఓటింగ్ నమోదు.. మహిళలే అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగం



రాయదుర్గం, నవంబరు 1 మనం న్యూస్: రాయదుర్గం పురపాలక సంఘ పరిధిలో ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. భారీ పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. పట్టణంలోని అన్ని వార్డుల్లో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేశారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం రాయదుర్గం పురపాలక సంఘ పరిధిలో మొత్తం 53,696 మంది ఓటర్లు ఉండగా, వారిలో 40,657 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం 75.71 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారికంగా ప్రకటించారు.జిల్లాలోనే అత్యధిక స్థాయిలో పోలింగ్ నమోదైన ప్రాంతాల్లో రాయదుర్గం ముందంజలో నిలిచినట్లు ఎన్నికల వర్గాల సమాచారం. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములయ్యారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని అధికారులు వెల్లడించారు. మొత్తంగా రాయదుర్గంలో ప్రశాంతంగా, అధిక శాతం ఓటింగ్ నమోదవడంతో ఎన్నికల అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

ఉత్కంఠకు తెర.. ప్రశాంతంగా పోలింగ్

– ఓటు హక్కు – వినియోగించుకున్న ప్రజలు
– ఆరు మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముగిసిన ఎన్నికల ప్రక్రియ
– సమస్యాత్మక కేంద్రాలపై పోలీసుల ప్రత్యేక నిఘా.. పటిష్ట బందోబస్తు మధ్య ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు



పుట్టపర్తి, నవంబర్ 1: మనం న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆదివారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం చేపట్టిన ముందస్తు చర్యలు ఫలించడంతో జిల్లా వ్యాప్తంగా పోలింగ్ సజావుగా సాగింది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని ధర్మవరం, పుట్టపర్తి, హిందూపురం, పెనుకొండ, మడకశిర, కదిరి ఆరు మున్సిపాలిటీల పరిధిలో ఉదయం నుంచి పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఆయా ప్రాంతాల్లో ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించగా, ఓటర్లు క్రమశిక్షణతో బారులు తీరి ఓటు వేశారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ధర్మవరం పట్టణంలోని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పుట్టపర్తి చిత్రావతి గుట్ట ప్రాంతంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అర్బన్ సీఐ యువరాజ్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సున్నితమైన ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలతో పాటు ఫ్లైకింగ్ ఫోర్స్, ప్రత్యేక ఫ్లైకింగ్ ఫోర్స్, క్విక్ రియాక్షన్ బృందాలను మోహరించారు. మొబైల్ బృందాలు నిరంతరం పర్యటిస్తూ పరిస్థితులను పర్యవేక్షించాయి. మరోవైపు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్‌తో పాటు పోలీసు చట్టంలోని 30వ సెక్షన్‌ను కట్టుదిట్టంగా అమలు చేశారు.





ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంపై జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేస్తూ, పోలీసులకు, ఎన్నికల అధికారులకు సహకరించిన ఓటర్లు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



నా పేరు పరిటాల శ్రీరామ్.. నల్లచెరువు అభివృద్ధికి నేనున్నా..

– పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు..
– కే.పూలకుంటలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం..
– మంగళహారతులతో టీడీపీ శ్రేణుల ఘన స్వాగతం..
– మండల అభివృద్ధే లక్ష్యంగా రాజకీయ అడుగులు..

నల్లచెరువు నవంబర్ 01 మనం న్యూస్: "నా పేరు పరిటాల శ్రీరామ్.. పరిటాల రవీంద్ర తనయుడిగా, పరిటాల సునీతమ్మ కుమారుడిగా మాత్రమే కాదు.. నల్లచెరువు ప్రజల అభిమానం పొందే నాయకుడిగా మీ ముందుకు వచ్చాను. మీ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, మీ సమస్యలకు పరిష్కారం చూపడం, మన మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం నా లక్ష్యం" అనే రాజకీయ సందేశంతో నల్లచెరువు జడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ మండలంలో తన ప్రచారాన్ని ప్రారంభించారు.మొదట మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దిన్నె ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కే.పూలకుంట గ్రామంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి వెళ్లే దారిపొడవునా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంగళహారతులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణుల ఉత్సాహం, నాయకుల ఆత్మీయ పలకరింపుల మధ్య సాగిన ఈ పర్యటన మండల రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

రాజకీయ వారసత్వం.. ప్రజాసేవే లక్ష్యం..!

తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన పరిటాల కుటుంబం నుంచి వచ్చిన శ్రీరామ్‌కు రాజకీయ నేపథ్యం బలంగా ఉంది. దివంగత పరిటాల రవీంద్ర వారసుడిగా, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే పరిటాల సునీత కుమారుడిగా ఆయన రాజకీయ ప్రస్థానం కొనసాగుతోంది. 2019లో రాప్తాడు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన ఆయన, అనంతరం ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.ఇప్పుడు నల్లచెరువు జడ్పీటీసీ స్థానం నుంచి బరిలోకి దిగడంతో ఆయన రాజకీయ ప్రయాణం మరో కీలక మలుపు తిరిగింది.తన కుటుంబ రాజకీయ నేపథ్యాన్ని ప్రజలకు పరిచయం చేస్తూనే, స్థానిక సమస్యలపై దృష్టి సారించి మండల అభివృద్ధికి కృషి చేస్తాననే భరోసా కల్పించడం ఆయన ప్రచారంలో ప్రధాన అంశంగా మారింది.

నల్లచెరువుకు జిల్లా స్థాయిలో బలమైన గొంతుక కావాలి..!

జడ్పీటీసీ ఎన్నికలు కేవలం ఒక అభ్యర్థి గెలుపోటములకు సంబంధించినవి మాత్రమే కాదు.. మండలంలోని గ్రామాల సమస్యలను జిల్లా పరిషత్ స్థాయిలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశమని టీడీపీ శ్రేణులు ప్రచారంలో వివరిస్తున్నాయి.నల్లచెరువు మండలానికి సాగునీటి సమస్యలు, గ్రామీణ రహదారులు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి అంశాల్లో అవసరమైన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవడం, మంజూరైన అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా పర్యవేక్షించడం వంటి అంశాలను తన కార్యాచరణలో భాగంగా తీసుకోవాలనే సందేశాన్ని ఆయన ప్రచారం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

పదవి కోసం కాదు.. ప్రజల పక్షాన నిలిచేందుకు పోటీ..!

నల్లచెరువు ప్రజలకు నా నమస్కారం. నేను మీ ముందుకు ఒక అభ్యర్థిగా మాత్రమే రాలేదు.. మీ సమస్యలను తెలుసుకోవడానికి, మీ ఆకాంక్షలను అర్థం చేసుకోవడానికి, మీకు అందుబాటులో ఉండే నాయకుడిగా నిలవాలనే సంకల్పంతో వచ్చానని పేర్కొన్నారు. పరిటాల రవీంద్ర రాజకీయ వారసత్వం నాకు బాధ్యతను గుర్తుచేస్తుందని తెలిపారు.పరిటాల సునీతమ్మ ప్రజాజీవితం నాకు ప్రజలతో ఉండాల్సిన అవసరాన్ని తెలియజేస్తుందన్నారు. ఆ రాజకీయ నేపథ్యాన్ని గౌరవిస్తూ, నా పని ద్వారా మీ ఆదరాభిమానాలను సంపాదించుకోవాలనుకుంటున్నానన్నారు.మన నల్లచెరువు మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందాలని రహదారుల సమస్యలు పరిష్కారం కావాలని. తాగునీటి ఇబ్బందులు తగ్గాలని రైతులకు అవసరమైన సదుపాయాలపై సంబంధిత అధికారులతో మాట్లాడాలని యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని,విద్య, వైద్య సదుపాయాలు మెరుగుపడాలనే సంకల్పంతో మీ ముందుకొచ్చానని తెలిపారు.గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటానని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని జిల్లా పరిషత్ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలపై నిరంతరం ప్రయత్నిస్తానని ఏ పని ఎక్కడ ఆగిపోయింది? ఎందుకు ఆలస్యమవుతోంది? ప్రజలకు అందాల్సిన ప్రయోజనం ఎందుకు అందడం లేదు? అనే అంశాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలనుకుంటున్నానన్నారు.మీరు నాపై ఉంచే నమ్మకమే నా బలం. మీ సమస్యలను నా సమస్యలుగా భావించి ముందుకు సాగడమే నా లక్ష్యం. మన మండల అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని కోరారు.

కుటుంబ నేపథ్యం ఒకవైపు.. ప్రజల తీర్పు మరోవైపు..!

పరిటాల కుటుంబానికి ఉన్న రాజకీయ గుర్తింపు శ్రీరామ్‌కు ప్రచారంలో ఒక ముఖ్యమైన బలం కావచ్చు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థి ప్రజలకు ఎంత చేరువయ్యారు? గ్రామాల సమస్యలపై ఆయనకు ఎంత అవగాహన ఉంది? ఎన్నికల అనంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారా? అభివృద్ధి పనుల కోసం ఎంతవరకు ప్రయత్నిస్తారు? అనే అంశాలు కూడా ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేసే అవకాశముంది.ఈ నేపథ్యంలో నల్లచెరువు నుంచి జడ్పీటీసీగా ఎన్నికైతే మండల సమస్యలను జిల్లా స్థాయిలో బలంగా వినిపించే అవకాశం ఉంటుందనే అంశాన్ని టీడీపీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. పరిటాల శ్రీరామ్‌కు లభిస్తున్న ఆతిథ్యం, పార్టీ నాయకులు, కార్యకర్తల ఉత్సాహం ఎన్నికల ప్రచారానికి కొత్త ఊపునిస్తున్నాయి.

ఇది కేవలం ప్రచారం కాదు.. రాజకీయ పరిచయానికి వేదిక..!

కే.పూలకుంటలో ప్రారంభమైన ప్రచారం ద్వారా పరిటాల శ్రీరామ్ తన రాజకీయ నేపథ్యాన్ని ప్రజలకు పరిచయం చేసుకోవడంతోపాటు, నల్లచెరువు మండల అభివృద్ధిపై తన వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కుటుంబ రాజకీయ వారసత్వాన్ని ప్రజాసేవతో అనుసంధానించగలిగితేనే స్థానికంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఏర్పడుతుందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది."నా పేరు పరిటాల శ్రీరామ్.. నా లక్ష్యం నల్లచెరువు అభివృద్ధి" అనే నినాదంతో ఆయన సాగిస్తున్న రాజకీయ ప్రయాణం ఎలాంటి ప్రజా స్పందనను సొంతం చేసుకుంటుందో, ఓటర్లు ఎలాంటి తీర్పు ఇస్తారో వేచి చూడాలి.